CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 | సంచిక : 39 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | గురువారం 16 అక్టోబర్ 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


## జాగృతి బ్యానర్ నుంచి కేసీఆర్ ఫోటో ఔట్...

- ఇంకా ఆ చెట్టు కింద ఉండలేను
- కేసీఆర్ ఫొటో పెట్టుకోవడం నైతికత కాదు
- జయశంకర్ సార్ ఫొటో వాడుతాను
- 'జాగృతి జనంబాట' పై ఎమ్మెల్సీ కవిత
- ఈ నెల 25న నిజామాబాద్ లో ప్రారంభం




హైదరాబాద్ పెన్ పవర్: బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెన్షన్ కు గురైన కవిత తెలంగాణ జాగృతి పేరుతో కార్యక్రమాలు చేస్తున్న విషయం తెలిసిందే. మొన్నటి వరకు కేసీఆర్ ఫొటోను తన బ్యానర్ లో వాడుకున్న కవిత .. ఇకపై తన తండ్రి ఫొటో వాడనని తేల్చేశారు. దీంతో బాపు కేసీఆర్ ఫొటో లేకుండానే కవిత యాత్ర సాగనుంది. కేసీఆర్ ఉద్యమకారుడని, తెలంగాణ తెచ్చిన వ్యక్తి అని కానీ ఆయన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా కూడా ఉన్నారని అన్నారు. ఆ పార్టీ నుంచి సస్పెండ్ అయిన తర్వాత ఆ చెట్టు కింద ఉండలేనని అన్నారు. తన తోవ తాను వెతుక్కుంటున్నానని కవిత చెప్పారు. కేసీఆర్ ఫొటో పెట్టుకోవడం కూడా నైతికత కాదని చెప్పారు. తన బ్యానర్ పై జయశంకర్ సార్ ఫొటో పెట్టుకుంటానంటూ క్లారిటీ ఇచ్చారు. ఈ నెల 25 నుంచి తాను తెలంగాణ వ్యాప్తంగా జాగృతి జనంబాట పేరుతో యాత్ర చేయనున్నట్టు కవిత ప్రకటించారు.

ఈ మేరకు సంస్థ కార్యాలయంలో ఇవాళ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ నెల 25 న నిజామాబాద్ జిల్లాలో తన యాత్ర

మొదలవుతుందని వెల్లడించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 13తో తన యాత్ర హైదరాబాద్ లో ముగుస్తుందని అన్నారు. తన యాత్రకు సంబంధించిన షెడ్యూల్ ను కూడా కవిత రిలీజ్ చేశారు.

## జూబ్లీహిల్స్ లో ఫైట్ స్టార్ట్...

### మూడు పార్టీల నుంచి క్యాండిడేట్లు ఫైనల్




- జూబ్లీహిల్స్ లో ఫైట్ స్టార్ట్... మూడు పార్టీల నుంచి క్యాండిడేట్లు ఫైనల్
- నామినేషన్ వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి సునీత
- ప్రచారంలో కాంగ్రెస్ క్యాండిడేట్ నవీన్ యాదవ్
- గెలుపు కోసం బస్తీల్లో పర్యటిస్తున్న రాష్ట్ర మంత్రులు
- బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి ఫైనల్
- బీసీలకు ఇవ్వలేదంటూ రాజాసింగ్ విమర్శలు

హైదరాబాద్ పెన్ పవర్: మూడు పార్టీల తరఫున పోటీ చేసే అభ్యర్థులెవరో తేలిపోయింది. బీజేపీ అభ్యర్థిని ఆ పార్టీ జాతీయ నాయకత్వం ప్రకటించింది. గతంలో ఇక్కడి నుంచి పోటీ చేసి మూడోస్థానానికి పరిమితమైన లంకల దీపక్ రెడ్డి పేరును ఖరారు చేసింది. ఆయన 2023 ఎన్నికల్లో 25,866 ఓట్లు సాధించారు. గత ఎన్నికల్లో ఇక్కడ దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ బీఆర్ఎస్ అభ్యర్థిగా, కాంగ్రెస్ క్యాండిడేట్ గా అజారుద్దీన్ బరిలో నిలిచారు. గోపీనాథ్ కు 80,549 ఓట్లు రాగా, కాంగ్రెస్ తరఫున బరిలోకి దిగిన అజారుద్దీన్ కు 64,212ఓట్లు లభించాయి. ఎంఐఎం తరఫున పోటీ చేసిన రషీద్ ఫరాజుద్దీన్ కు 7,848 ఓట్లు వచ్చాయి. ఈ సెగ్మెంట్ పరిధిలోని ముస్లిం ఓట్లు గణనీయంగా ఉండటంతో మజ్లిస్ నిర్ణయాత్మక శక్తిగా ఉంటుంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అజారుద్దీన్ ను

వివరాలు 2లో..




## తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

- ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో కీలకోపన్యాసం చేయనున్న మంత్రి
- దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు
- ఆహ్వానించిన ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ

వివరాలు 2లో..

## మాకు భారత్ సాయం కావాలి..

### అమెరికా ఆర్థిక మంత్రి



వివరాలు 2లో..

- అరుదైన ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు
- ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యక్ష సవాలేనన్న స్కాట్ బెసెంట్
- అమెరికా ప్రపంచ శాంతిని కోరుకుంటుంటే.. చైనా మాత్రం ఆర్థిక యుద్ధం చేస్తోందని ఫైర్

### త్వరలో వందేభారత్ 4.0 : గంటకు 350 కిలోమీటర్లు..

## సెమీ హైస్పీడ్ రైళ్లలో కొత్త వర్షన్

హైదరాబాద్ పెన్ పవర్: భారతదేశపు సెమీహైస్పీడ్ రైళ్లలో కొత్త వెర్షన్ రాబోతుందని రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. వందేభారత్ 4.0 అభివృద్ధి చేయ నున్నట్లు వెల్లడించారు. ఆధునిక సాంకేతికతతో దేశాన్ని గ్లోబల్ సప్లయిర్గా మార్చే దిశగా కీలక అడుగులు వేస్తున్నామని చెప్పారు. ఇది రైల్ సెక్టా ర్ లో భారతీయ నైపుణ్యాన్ని, అంతర్జాతీ య మా ర్కెట్లో అవకాశం


వివరాలు 2లో..



## ఉత్తరాఖండ్‌లో వింత జ్వరం వ్యాప్తి: కేవలం 15 రోజుల్లో 10 మంది మృతి...

హైదరాబాద్ పెన్ పవర్:ఉత్తరాఖండ్‌లో అంతు చిక్కని జ్వరం కారణంగా అల్మోరా, హరిద్వార్ జిల్లాల్లో కేవలం 15 రోజుల్లో 10 మంది మరణించడంతో స్థానికుల్లో భయాందోళనలు పుట్టిస్తుంది. చనిపోయిన వారికి ఎక్కువగా జ్వరం, ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గడం కనిపించింది. ఈ లక్షణాలు సాధారణంగా డెంగ్యూ వంటి వైరల్ ఫీవర్ వచ్చినపుడు కనిపిస్తాయి. దీంతో డెంగ్యూ వ్యాప్తి

వివరాలు 2లో..



### పండగ ఆఫర్లతో

## సైబర్ వల..

### ఆన్‌లైన్ షాపింగ్‌లో జాగ్రత్త అంటూ పోలీసుల హెచ్చరిక!



- పండగ సీజన్‌లో పెరిగిన సైబర్ మోసాలపై హైదరాబాద్ పోలీసుల హెచ్చరిక
- నకిలీ వెబ్‌సైట్లు, ఏపీకే ఫైల్స్‌తో ఆన్‌లైన్ షాపర్లే లక్ష్యంగా మోసాలు
- గిఫ్ట్ ఆఫర్ నమ్మి రూ.1.40 లక్షలు నష్టపోయిన సికింద్రాబాద్ మహిళ
- ఫేక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి వృద్ధుడు రూ.1.02 లక్షలు పోగొట్టుకున్న వైనం
- గుర్తుతెలియని లింకులు, యాప్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచన
- మోసపోతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని వెల్లడి

వివరాలు 2లో..

### రన్నింగ్ ట్రైన్ లో మహిళపై అత్యాచారం..

## గుంటూరులో దారుణం

- బోగీలో ఒంటరిగా ఉన్న తనను కత్తితో బెదిరించి రేప్ చేశాడని వెల్లడి
- గుంటూరు, పెద్దకూరపాడు స్టేషన్ల మధ్య ఘటన
- చర్లపల్లి చేరుకున్నాక రైల్వే పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు

హైదరాబాద్ పెన్ పవర్: రైలు ప్రయాణంలో ఒంటరిగా ఉన్న మహిళపై ఓ దుండగుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. బోగీలో బాధితురాలు తప్ప ఎవరూ లేకపోవడాన్ని అవకాశంగా తీసుకున్న దుండగుడు.. కత్తితో బెదిరించి అత్యాచారం చేయడంతో పాటు బాధితురాలి డబ్బు, నగలు ఎత్తుకెళ్లాడు. ఏపీలోని రాజమహేంద్రవరం

వివరాలు 2లో..




## దొంగ ఓట్లు తెచ్చిందే బీఆర్ఎస్.. కేటీఆర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం




హైదరాబాద్ పెన్ పవర్: జూబ్లీహిల్స్ లో ఓట్ల చోరీ జరిగిందని కేటీఆర్ అనటం హాస్యాస్పదమని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. అసలు రాష్ట్రంలో దొంగ ఓట్లు తెచ్చిందే బీఆర్ఎస్ పార్టీ అని ఆరోపించారు. నిజామాబాద్లో అర్వింద్మాట్లాడుతూ జూ బ్లీహిల్స్ అపార్టుమెంటులో 43 ఓట్లు దొంగ ఓట్లైతే, బోధన్లో బీఆర్ఎస్ హయాంలో 42 దొంగ పాస్పోర్టులు ఇచ్చిన సంగతి మరిచారా అంటూ ఫైర్అయ్యారు. బంగ్లాదేశ్, మయన్మార్ దే శస్తులకు గతంలో ఆశ్రయం ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీనే అని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ క్లబ్బుల్లో డ్రగ్స్, మత్తు పదార్థాలు సప్లై చేసింది కేటీఆర్ కాదా అని ప్రశ్నించారు. 42 శాతం బీసీ రిజ ర్వేషన్ అంశంలో కాంగ్రెస్ డ్రామాలాడుతోందని విమర్శించా రు. నిజామాబాద్ జిల్లాలో ఆర్వోబీల నిధులు వెంటనే విడుదల చేయకపోతే నిరాహార దీక్ష చేపడతానని.. దీపావళి వరకు రాష్ట్ర ప్రభుత్వానికి సమయం ఇస్తున్నా అంటూ వార్నింగ్ ఇచ్చారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వాస్తవాలు తెలుసుకోకుండ. . కేంద్రంపై తప్పుడు స్టేట్ మెంట్స్ ఇవ్వొద్దని సూచించారు.

## నామినేషన్ వేసిన మాగంటి సునీత.. వెంట కేటీఆర్, ముఖ్యనేతలు



- జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత నామినేషన్
- దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో అనివార్యమైన ఉపఎన్నిక
- సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ తీవ్ర ప్రయత్నం

వివరాలు 2లో..



## 2040లో భారతీయ వ్యోమగామి చంద్రుడిపై అడుగు పెడతారు

- అంతరిక్ష రంగ అభివృద్ధికి అనేక ప్రాజెక్టులు చేపట్టినట్లు వెల్లడి
- 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపిస్తామన్న ఇస్రో చీఫ్
- దేశంలో ఇప్పుడు 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పని చేస్తున్నాయన్న ఇస్రో చీఫ్

హైదరాబాద్ పెన్ పవర్:వికసిత భారత్‌కు సూచికగా 2040లో భారతీయ వ్యోమగామి చంద్రుడిపై అడుగు పెట్టనున్నారని ఇస్రో ఛీఫ్ నారాయణన్ పేర్కొన్నారు. అంతరిక్ష రంగ అభివృద్ధికి ప్రస్తుతం అనేక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# మీరు-మీరు చేతులు కలిపి.. తెలంగాణ గొంతు కోస్తారా?!

"మీరు-మీరు చేతులు కలిపి.. తెలంగాణ గొంతు కోస్తారా?. మేం చెబుతున్న వాదన వినిపించుకోరా? మీ ఇష్టానికి వ్యవహరించి మా హక్కులు కాలరాస్తారా?" అంటూ.. తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి సుదీర్ఘ ఉత్తరం రాసింది. తీవ్రస్థాయి పదాలతో కేంద్రంపై నిప్పులు చెరిగింది. తెలంగాణ హక్కుల సంగతేంటి? ముందు అవి తేల్చాలని ప్రశ్నించింది. తెలంగాణలోనూ అనేక సమస్యలు ఉన్నాయని.. రైతులు కూడా ఇబ్బంది పడుతున్నారని తెలిపింది. తమకు కేటాయించాల్సిన జలాలపైనా స్పష్టత ఇవ్వాలన్నా రు. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖకు రాష్ట్ర ప్రభుత్వం సుదీర్ఘ లేఖ సంధించింది.

### విషయం ఏంటి?

ఏపీ ప్రభుత్వం పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ముందుకు వెళ్తోంది. దీనిపై తెలంగాణ, కర్ణాటకలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయినప్పటికీ.. ఏపీ ప్రభుత్వం గోదావరి జలాల్లో వృథాగా పోతున్న నీటిని మాత్రమే తాము వాడుకుంటామని చెబుతోంది. ఏటా వెయ్యి టీఎంసీల జలాలు సముద్రంలోకి వృథాగా పోతున్నాయని.. వీటిలో కేవలం 200 టీఎంసీల నీటిని మాత్రమే వాడుకుంటామని చెబుతోంది. దీనికి సంబంధించి కేంద్రం వద్ద పెద్ద పంచాయతీనే కొనసాగుతోంది. ఇటీవల ఏపీ ప్రభుత్వం కేంద్రానికి మరోసారివిజ్ఞప్తి చేసి.. ప్రాజెక్టు విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరింది. ఈ ప్రాజెక్టు డిటైల్డ్ రిపోర్టు(డీపీఆర్)ను కూడా సిద్ధం చేస్తోంది. దీనికి సంబంధించి.. టెండర్లు పిలిచింది. దీని ప్రకారం.. బనకచర్ల ప్రాజెక్టు వ్యయం, నిర్మాణానికి సంబంధించిన డిజైన్లను సదరు కంపెనీలు అందిస్తాయి. వీటిని కేంద్రానికి పంపించనున్నారు. మరోవైపు గోదావరి జలాల్లో లభ్యత ఎంత? ఎంత నీరు సముద్రంలోకి పోతోందన్న విషయాలపై కూడా ఏపీ ప్రభుత్వం సమగ్ర అధ్యయనం చేయిస్తోంది. ఈ రెండు అంశాలను పరిగణనలోకి తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం ఏపీ సర్కారు దూకుడుగా ఉందని.. బనకచర్ల విషయంలో కేంద్రం పరోక్షంగా సహకరిస్తోందని ఆరోపిస్తోంది. అందుకే.. ప్రస్తుతం టెండర్ల దశకు వచ్చారని పేర్కొంది. మరికొన్ని రోజులు ఆగితే భూసేకరణ దశలోకి కూడా అడుగు పెడతారని ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని ఏపీప్రభుత్వాన్ని నిలువరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం కోరింది. ఈ క్రమంలోనే మీతో పొత్తు ఉందని.. ఏపీకి మితిమీరిన విధంగా సాయం చేస్తున్నారని ఆరోపించడం గమనార్హం. దీనివల్ల తెలంగాణ రైతులు, ప్రజల ప్రయోజనాలకు భంగం వాటిల్లుతుందని పేర్కొన్నారు. దీనిపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర విచారం వ్యక్తం చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే స్పందించి ఏపీ సర్కారును నిలువరించాలని కోరింది.

# జూబ్లీహిల్స్ లో ఫైట్ స్టార్ట్...

- మొదటి పేజి తరువాయి
అభ్యర్థిగా బరిలోకి దింపడంతో ముస్లిం ఓట్లు అజారుద్దీన్ కు మళ్లాయి. దీంతో పాటు బీఆర్ఎస్ కూడా ఓటును షేర్ చేసుకుందనే విశ్లేషణలున్నాయి. ఈ క్రమంలో మాగంటి గోపీనాథ్ 16,337 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

**బరిలో వీరే**

ఈ సారి మూడు ప్రధాన పార్టీల నుంచి అభ్యర్థులెవరనేది తేలిపోయింది. బీఆర్ఎస్ పార్టీ తరపున గోపీనాథ్ సతీమణి సునీత రంగంలోకి దిగింది. ఆమె ఇప్పటికే ప్రచారంలో తలమునకలయ్యారు. కాంగ్రెస్ పార్టీ తరపున 2018లో ఎంఐఎం అభ్యర్థిగా బరిలోకి దిగి భారీగా ఓట్లు పొందిన నవీన్ యాదవ్ పోటీలో ఉన్నారు. అదే విధంగా 2023 ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసిన లంకల దీపక్ రెడ్డికి బీజేపీ టికెట్ ఖరారు చేసింది. ఈ సారి మజ్లిస్ పోటీకి దూరంగా ఉంటోందని సమాచారం. దీంతో ఇక్కడ మైనార్టీల ఓట్లే కీలకంగా మారనున్నాయి. ఆ ఓట్లు ఎవరికి వస్తే వారు విజయం సాధించే అవకాశం ఉంటుంది. బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న మాగంటి సునీత సానుభూతితో పాటు తన భర్త గోపీనాథ్ చేసిన అభివృద్ధిపై ప్రధానంగా ఆశలు పెట్టుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ స్థానికుడు కావడంతోపాటు అధికార పార్టీ తరపున పోటీచేస్తుండటం కలిసొచ్చే అంశమనే విశ్లేషణలున్నాయి. లంకల దీపక్ రెడ్డి కూడా గత ఎన్నికల్లో ఓడిపోయిన సింపథీతోపాటు హిందూ ఓటు బ్యాంకును ప్రధానగా నమ్ముకున్నారని సమాచారం.

# నామినేషన్ వేసిన మాగంటి సునీత.. వెంట కేటీఆర్, ముఖ్యనేతలు

జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గానికి జరగనున్న ఉపఎన్నికల ప్రక్రియ వేడెక్కింది. బీఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీత తన నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర ముఖ్య నేతలతో కలిసి ఈరోజు ఆమె షేక్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి తొలి సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు.
సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ ఉపఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఈ స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ అత్యంత పట్టుదలగా ఉంది.
ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అక్టోబర్ 22న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు అక్టోబర్ 24వ తేదీ వరకు గడువు విధించారు. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు.

# ఉత్తరాఖండ్‌లో వింత జ్వరం వ్యాప్తి: కేవలం 15 రోజుల్లో 10 మంది మృతి...

- మొదటి పేజి తరువాయి
అయి ఉంటుందని స్థానికులు అనుమానిస్తున్నారు. అల్మోరాలో ఏడుగురు, హరిద్వార్‌లో ముగ్గురు చనిపోయారు. అల్మోరాలో సంభవించిన ఏడు మరణాలలో మూడు మాత్రమే వైరల్ ఇన్‌ఫెక్షన్ వల్ల జరిగి ఉండవచ్చని, మిగిలినవి వయసు సంబంధిత ఆరోగ్య సమస్యల కారణంగా ఉండవచ్చని డాక్టర్ వివరించారు. రాష్ట్ర ఆరోగ్య కార్యదర్శి ఆర్ రాజేష్ కుమార్, ఇదో పెద్ద అంతుచిక్కని జ్వరం లేదా డెంగ్యూ వ్యాప్తి కాదని, ప్రస్తుతానికి సీజనల్ వైరల్ ఫీవర్ అని భావిస్తున్నామని పేర్కొన్నారు. చలికాలం పెరిగే కొద్దీ ఈ కేసుల సంఖ్య తగ్గుతుందని భావిస్తున్నట్లు చెప్పారు.
ఈ మరణాలతో చనిపోయినవారికి పోస్ట్‌మార్టం నిర్వహించకపోవడంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తారు. శవపరీక్ష లేకుండా మరణానికి అసలు కారణం ఎలా తెలుస్తుందని
ప్రశ్నిస్తున్నారు. అయితే ఈ మరణాలకు కచ్చితమైన కారణం తెలుసుకోవడానికి ఆరోగ్య అధికారులు వెంటనే రంగంలోకి దిగి బాధితుల నుండి సాంపుల్స్ తీసుకొని అల్మోరా మెడికల్ కాలేజీకి పంపించారు. ల్యాబ్ రిపోర్టు వచ్చిన తర్వాతే పూర్తి వివరాలు తెలుస్తాయని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ చంద్ర తివారీ తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో వైద్య బృందాలను మోహరించి, పర్యవేక్షణ ముమ్మరం చేశారు.

# మాకు భారత్ సాయం కావాలి..

ప్రపంచంలోనే అరుదైన ఖనిజాల విషయంలో చైనా పోకడను అమెరికా తప్పుబట్టింది. చైనాలో దొరికే ఈ అరుదైన ఖనిజాలపై అక్కడి ప్రభుత్వం కట్టడిచేస్తోందని, తద్వారా ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించింది. ఈ ధోరణిని అమెరికా సహించబోదని ఆ దేశ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ స్పష్టం చేశారు. ఈ విషయంలో చైనాను ఎదుర్కోవాలంటే తమకు భారత్ సాహాయం కావాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు దిగుమతుల వ్యవహారంలో భారత్ పై అమెరికా భారీగా పన్నులు విధించిన విషయం తెలిసిందే. అయితే, చైనా విషయంలో మాత్రం భారత్ తమకు సాహాయం చేయాలని అమెరికా కోరడం గమనార్హం.
అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఇటీవల ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ప్రపంచంలో మరెక్కడా లభించని అరుదైన ఖనిజాల ఎగుమతిపై చైనా ఇటీవల నియంత్రణ విధించిందని చెప్పారు. విదేశీ కంపెనీలు వాటిని దిగుమతి చేసుకోవాలంటే చైనా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలనే షరతు విధించిందన్నారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యక్ష సవాలేనని బీజింగ్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. ఇది చైనాకు, ప్రపంచ దేశాలకు మధ్య నెలకొన్న పోటీ అని ప్రపంచ పంపిణీ వ్యవస్థలపై చైనా గురిపెట్టిందని ఆయన మండిపడ్డారు. బీజింగ్ దూకుడును అమెరికా అడ్డుకుంటుందన్నారు. ఇందుకోసం భారత్, ఐరోపా దేశాల మద్దతు కావాలని వెల్లడించారు. అమెరికా ప్రపంచ శాంతిని కోరుకుంటుంటే.. చైనా ఆర్థిక యుద్ధం చేస్తోందని స్కాట్ బెసెంట్ దుయ్యబట్టారు.

# 2040లో భారతీయ వ్యోమగామి చంద్రుడిపై అడుగు పెడతారు

- మొదటి పేజి తరువాయి
వాటిలో 80 వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్ల తయారీ, 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనానికి వీనస్ ఆర్బిటర్ మిషన్ ఏర్పాటు వంటి లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు. 2027లో చేపట్టబోయే మానవసహిత గగనయాత్ర మిషన్ ప్రణాళికాబద్ధంగా సాగుతోందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత చంద్రయాత్ర చేపట్టాలని ప్రధాన మంత్రి నిర్దేశించారని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఈ అంతరిక్ష యాత్ర కీలకమని ఆయన అన్నారు. కొన్నేళ్ల క్రితం అంతరిక్ష రంగంలో రెండు లేదా మూడు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణపై అధ్యయనం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ వెల్లడించారు. వ్యవసాయం మొదలు వాహన పర్యవేక్షణ వరకు ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఈ ప్రయోగాలు ఉపయోగపడుతున్నాయని తెలిపారు.

# రన్నింగ్ ట్రైన్ లో మహిళపై అత్యాచారం.. గుంటూరులో దారుణం

- మొదటి పేజి తరువాయి
సంత్రగచి స్పెషల్ ట్రైన్ లో ఈ దారుణం చోటుచేసుకుంది. బాధితురాలు, పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. చర్లపల్లి వెళ్లేందుకు బాధిత మహిళ రాజమహేంద్రవరంలో సంత్రగచి స్పెషల్ ఎక్కింది. రైలు గుంటూరు దాటిన తర్వాత ఆ బోగీలో తను తప్ప ఎవరూ లేరని, ఇంతలోనే 40 సంవత్సరాల వయస్సున్న దుండగుడు బోగీలోకి వచ్చాడని తెలిపింది. తాను ఒంటరిగా ఉండడాన్ని అవకాశంగా తీసుకున్న నిందితుడు.. కత్తితో బెదిరించి తనపై అఘాయిత్యం చేశాడని తెలిపింది. రైలు గుంటూరు, పెద్దకూరపాడు మధ్య ప్రయాణిస్తుండగా ఈ దారుణానికి పాల్పడ్డాడని చెప్పింది. అనంతరం, తన హ్యాండ్ బ్యాగ్, సెల్ ఫోన్ లాక్కుని పెద్దకూరపాడు స్టేషన్ లో రైలు ఆగగానే దిగిపోయాడని తెలిపింది. చర్లపల్లికి చేరుకున్నాక బాధితురాలు జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రైల్వే పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి.. దర్యాప్తు ప్రారంభించారు.

### త్వరలో వందేభారత్ 4.0 : గంటకు 350 కిలోమీటర్లు..

# సెమీ హైస్పీడ్ రైళ్లలో కొత్త వర్షన్

- మొదటి పేజి తరువాయి
పెంచుతుందన్నారు. సీఐఐ ఇంటర్నేషనల్ రైల్ కాన్ఫరెన్స్లో అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ 'మోదీ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధి పై బలంగా ఫోకస్చేసింది. 11 ఏండ్లల్లో 35,000 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్ల నిర్మాణం చేపట్టాం. జపాన్ బుల్లెట్ రైల్ నెట్ వర్క్ మాదిరిగానే హైస్పీడ్ ప్యాసింజర్ రైల్ కారిడార్ల అభివృద్ధి చేయాలని ఆలోచిస్తున్నం. గరిష్ఠంగా గంటకు 350 కి.మీ వేగంతో రైలు ప్రయాణించేలా వాటి డిజైన్ ఉంటుంది. తద్వారా ప్యాసింజర్లకు సౌకర్యం, సమయం ఆదా అవుతుంది' అని తెలిపారు.

# తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం లభించింది. ఆయన 'ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో కీలకోపన్యాసం చేయనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో ఇది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సదస్సుగా పరిగణించబడుతుంది. ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ ఈ మేరకు ఆయనను ఆహ్వానించారు. దేశంలో ఈ గౌరవం పొందిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు కావడం విశేషం. ఈ సదస్సు ఈ నెల 21 నుండి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరగనుంది. గత రెండేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగంలో సాధించిన పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగిస్తారు. అదే సమయంలో తెలంగాణలో ఈ రంగంలో ఉన్న అనుకూలతలు, అవకాశాలను గురించి ఆయన ప్రస్తావిస్తారు.

# పండగ ఆఫర్లతో సైబర్ వల..

పండగ సీజన్ సమీపిస్తుండటంతో ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరించారు. దీపావళి సందర్భంగా సైబర్ నేరగాళ్లు భారీ డిస్కౌంట్లు, బహుమతుల పేరుతో వినియోగదారులను ఆకర్షించి, ఆర్థికంగా మోసగిస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. నకిలీ ఈ-కామర్స్ సైట్లు, ప్రమాదకరమైన ఏపీకే (%ూూాఖ%) ఫైల్స్, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని పోలీసులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు.

**మోసగాళ్లు అనుసరిస్తున్న విధానం**

సైబర్ నేరగాళ్లు పండగ వాతావరణాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు, బహుమతులపై నమ్మశక్యం కాని ఆఫర్లతో కూడిన లింకులను సర్క్యులేట్ చేస్తున్నారు. ఈ లింక్‌లపై క్లిక్ చేయడం లేదా వారు పంపిన ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా బాధితుల ఫోన్లలోకి మాల్‌వేర్ ప్రవేశిస్తుంది. దీని సాయంతో వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, క్రెడిట్/డెబిట్ కార్డు నంబర్లు, ఓటీపీలను దొంగిలించి ఖాతాలు ఖాళీ చేస్తున్నారు. కొందరు "దీపావళి గిఫ్ట్" వచ్చిందని నమ్మించి, ప్రాసెసింగ్ ఫీజు పేరుతో చిన్న మొత్తంలో డబ్బులు కట్టించుకుని, ఆ తర్వాత పెద్ద మొత్తంలో దోచేస్తున్నారు.

**నగరంలో వెలుగుచూసిన మోసాలు**

కేస్ స్టడీ 1: సికింద్రాబాద్‌కు చెందిన 29 ఏళ్ల మహిళకు ఓ ప్రముఖ షాపింగ్ సైట్ ప్రతినిధులుగా నమ్మించి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. ఆమె గతంలో చేసిన కొనుగోలు వివరాలు చెప్పి, ప్రత్యేక గిఫ్ట్ ఆఫర్‌కు ఎంపికయ్యారని తెలిపారు. రూ.5,000 విలువైన వస్తువు కొనుగోలు చేసి, ఆ మొత్తాన్ని నేరుగా ఓ బ్యాంక్ ఖాతాకు పంపాలని సూచించారు. ఆ తర్వాత గిఫ్ట్‌గా రానున్న ఐఫోన్ 13 కోసం జీఎస్టీ కింద రూ.9,840 చెల్లించాలని కోరారు. వారి మాటలు నమ్మిన ఆమె, పలు దఫాలుగా మొత్తం రూ.1,40,000 బదిలీ చేసి మోసపోయారు.
కేస్ స్టడీ 2: అజంపురాకు చెందిన 69 ఏళ్ల వృద్ధుడు ఓ ఆన్‌లైన్ యాప్ కస్టమర్ కేర్ కోసం గూగుల్‌లో వెతకగా, నకిలీ నంబర్ లభించింది. దానికి కాల్ చేయగా, అవతలి వ్యక్తి వాట్సాప్‌లో ఒక ఏపీకే ఫైల్ పంపి ఇన్‌స్టాల్ చేసుకోమని చెప్పాడు. అలా చేసిన వెంటనే, మోసగాళ్లు అతని కుటుంబ సభ్యుల ఫోన్లపై రిమోట్ యాక్సెస్ సంపాదించి, వారి బ్యాంకు ఖాతాల నుంచి రూ.1,02,194 విత్‌డ్రా చేశారు.

**ప్రజలకు పోలీసుల సూచనలు**

గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింక్‌లను క్లిక్ చేయవద్దు, అనధికారిక ఏపీకే ఫైల్స్‌ను ఇన్‌స్టాల్ చేయవద్దు.కేవలం విశ్వసనీయ, గుర్తింపు పొందిన ఈ-కామర్స్ వెబ్‌సైట్ల నుంచే కొనుగోళ్లు చేయాలి.అపరిచిత లింకులు, పోర్టళ్లలో మీ బ్యాంకింగ్, కార్డు వివరాలను ఎట్టిపరిస్థితుల్లోనూ నమోదు చేయవద్దు.బహుమతులు, రివార్డులు, లక్కీ డ్రాల పేరుతో వచ్చే కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దు.అన్ని ఆన్‌లైన్ బ్యాంకింగ్, షాపింగ్ ఖాతాలకు టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2FA) ఎనేబుల్ చేసుకోండి.
ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. తక్షణమే స్పందిస్తే మోసపూరిత లావాదేవీలను నిలిపివేసి, నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు.

# ఏజెన్సీ మారుమూల ప్రాంతంలో అల్లూరి జిల్లా కలెక్టర్ పల్లెనిద్ర...





**అడ్డతీగల, పెన్ పవర్, అక్టోబర్ 15:** అడ్డతీగల మండలం లో మారుమూల గ్రామమైన చాకిరేవుల గ్రామంలో మంగళవారం రాత్రి అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పల్లెనిద్ర చూశారు. ముందుగా అడ్డతీగల గ్రామ శివారు ఏకలవ్య మోడల్ స్కూల్ ను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడిన అనంతరం ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధనలు ఉండాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం వీరవరం ఆశ్రమ పాఠశాలను సందర్శించారు విద్యార్థులకు విద్యాబోధనపై పలు సూచనలు ఇచ్చారు. మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందజేయాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. సుమారు రాత్రి 9 గంటల ప్రాంతంలో చాకిరేవుల గ్రామానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు, గ్రామంలో మహిళలు గ్రామానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు హారతులు ఇచ్చి పూలమాలతో సత్కరించారు. బిజెపి జిల్లా కార్యదర్శి ఈ. స్వప్న కుమారి జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ కు శాలువా కప్పి స్వప్న కుమారి స్వాగతం పలికారు, అనంతరం గ్రామసభ నిర్వహించారు. గ్రామస్తులు వారి గ్రామానికి కావలసిన కనీస అవసరాలు గురించి కలెక్టర్ కు వివరించారు.త్రాగునీరు, వ్యవసాయానికి నీరు అందక ఇబ్బందులు పడుతున్నామని ,వైద్యం విషయంలో సంతృప్తిగా ఉన్నదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చాకిరేవుల గ్రామానికి దగ్గరలో ఉన్న నక్కల మెట్ట గ్రామానికి సరి అయిన రోడ్డు సదుపాయం, విద్యుత్ సదుపాయం కల్పించాలని కోరారు. అలాగే ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయి కల్పించాలని అలాగే కొద్దిపాటి వర్షానికి కరెంటు లేక ఇబ్బంది పడుతున్నామని, గ్రామంలో ఉన్న స్కూల్ బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకుందని వర్షం వస్తే స్కూల్ మొత్తం తడిసి ముద్దవుతుందని దీనివలన పిల్లలు ఇబ్బంది పడుతున్నారని, చాకిరేవుల గ్రామాన్ని ఆనుకుని 25 గ్రామాలు ఉన్నాయని వీటి మధ్యలో ఒక వాగు ప్రవహిస్తుందని, ఆ వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు, గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను గ్రామస్తులు వివరించారు. అనంతరం కలెక్టర్ ఆ సమస్యలకు సంబంధించిన అధికారులను పిలిచి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం డ్వాక్రా మహిళలతో కలెక్టర్ ముచ్చటించారు. ఈ కార్యక్రమం సుమారు రాత్రి 11 గంటల వరకు కొనసాగింది. అనంతరం స్కూల్ బిల్డింగ్ లో జిల్లా కలెక్టర్ పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ప్రాజెక్టు అధికారి బి. స్మరణ్ రాజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్ అన్ని శాఖల అధికారులు, మరియు గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు గ్రామస్తులు మరియు బలగాలను మోహరించి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కనకదుర్గ అమ్మవారి మహా అన్నదానం .


- అన్నదానం లో ఏడు వేలమంది స్త్రీలు .





**రౌతులపూడి పెన్ పవర్ అక్టోబర్ 15 .** స్థానిక రౌతులపూడి గ్రామంలో వెలసిన కనకదుర్గ అమ్మవారి విజయదశమిని పురస్కరించుకుని దేవి నవరాత్రులు తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. మండలంలోనే అతి వైభవంగా రోజుకో సాంఘిక సంస్కృతిక పౌరాణిక నాటకాలతో అతి సుందరమైన విద్యుత్ కాంతులతోదేవి నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. కనకదుర్గ అమ్మవారి ప్రియ పాత్రులైన ఆలయ కమిటీ వారు అమ్మవారి ఆశీస్సులుతో బుధవారం ఉదయం 11 గంటల నుండి ఆలయం వద్ద అమృత మహా అన్నదాన కార్యక్రమాన్ని అతి భారీ ఎత్తున గ్రామ పెద్దల సహకారంతో ప్రారంభించారు. ఈ అన్నదానం లో
మండల చుట్టుప్రక్కల గ్రామాల నుండి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించడానికి సుమారు ఏడు వేలమంది స్త్రీలు పాల్గొనడం అమ్మవారి మహిమగా కనువిందుచేసింది. అన్నదాన ఏర్పాటులో భాగంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.
స్త్రీలకు, పురుషులకు వేరు వేరు
కౌంటర్లను ఏర్పాటు చేసి ,అమ్మవారి అన్నదానప్రసాదాన్ని భక్తజన సందోహానికి అందించారు. ప్రతి ఒక్కరు కనకదుర్గ అన్న ప్రసాదాన్ని స్వీకరించి ఇంతటి భక్తిశ్రద్ధలతో ముందు ఉంటున్న ఆలయ కమిటీ వారికి స్థానిక గ్రామస్తులే గాక మండల స్థాయి భక్తులు కూడా శ్రీ కనకదుర్గ అమ్మవారి దీవెనలు మెండుగా ఉండాలని అమ్మవారిని కోరారు.

# రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ గా రాహుల్ మీనా బాధ్యతలు స్వీకరణ





**రాజమహేంద్రవరం, "పెన్ పవర్, అక్టోబర్,15:**రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ (ఆర్ఎంసి) కమిషనర్ గా రాహుల్ మీనా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ గా పనిచేస్తున్న ఆయనను రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ కు కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆర్ఎంసి కార్యాలయంలో కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. తొలుత కార్యాలయ ఆవరణలోని శ్రీశ్రీశ్రీ అభయ కనకదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ మీనా మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో నగరపాలక సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నగర ప్రజలకు అందుబాటులో ఉంటానని, సమస్యలుంటే తనను సంప్రదించాలని కోరారు. నగర ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని వెల్లడించారు. సాంకేతికత సాయంతో గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామని వివరించారు. కార్పొరేషన్ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అధికారులు, సిబ్బంది సహకరించాలని కోరారు. అనంతరం పలువురు అధికారులు కమిషనర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ పి. వి. రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్. వెంకటరమణ, సెక్రటరీ జి. శైలజ వల్లి, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఎంహెచ్ఓ వినూత్న, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, రెవెన్యూ అధికారులు సీహెచ్ శ్రీనివాసరావు, రవికుమార్, మేనేజర్ ఎండి అబ్దుల్ మలిక్, ఈఈ మదర్షా అలీ, సీఓసీ ఇంఛార్జి రవితేజ, అకౌంటెంట్ నాగమణి, సీఎంఎం రామలక్ష్మి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మర్యాదపూ ర్వకంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని కలసిన కమిషనర్ రాజీవ్ మీనా

నగరపాలక సంస్థ నూతన కమిషనర్ రాహుల్ మీనా బుధవారం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు కలెక్టర్ కీర్తి చేకూరి శు భాకాంక్షలు తెలియజేశారు.

నగరపాలక సంస్థ పరిధిలోని పలు అభివృద్ధి అంశాలు, ప్రజా సౌకర్యాల మెరుగుదల, శానిటేషన్, మౌలిక సదుపాయాల కల్పన పై అంశాలపై ఇరువురు చర్చించారు.

# 43వ వార్డులో ఆయేషా మసీదు షెడ్డుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన



**రాజమహేద్రవరం , పెన్ పవర్, అక్టోబర్,15:**గత ఎన్నికల్లో తమ ఘన విజయానికి కారకులైన ముస్లిం వర్గాల సంక్షేమానికి, వారి అభివృద్ధికి తాము సహాయ సహకారాలు అందిస్థామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. సుమారు రూ.10 లక్షల వ్యయంతో 43వ వార్డులోని ఆయేషా మసీదు లో షెడ్డు నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ సమయంలో తొలుత ఈ మసీదులో ఇఫ్తార్ విందు ఇచ్చి మిగతా వాటిని సందర్శించడం తమకు సెంటిమెంటు అని చెప్పారు. 2019 ఎన్నికల లో తన సతీమణి ఆదిరెడ్డి భవానీకి, 2024 ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి ఈ మసీదు పెద్దలు, నాయకులు ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. తమ భవానీ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఈ షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, 45 రోజుల్లో దీన్ని పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. రాజేంద్రనగర్ మసీదుకు పొజిషన సర్టిఫికెట్ గురించి కృషి చేశామని తమ భవాని చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.లక్ష ఇచ్చామని, తన మిత్రులు రూ.50 వేలు ఇచ్చారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, వి శంకర్, ముస్లిం మైనారిటీ నాయకులు చాన్ బాషా, ఎస్ కె బషీర్, అస్లాం, ఎండీ బాబా ఖాన్ (ఖాన్ భాయ్), అప్సరీ, రఫీ, ఎండీ షాజన్,అహ్మద్ ఉనిషా, మసీదు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కల్తీ మద్యం పాపం వైసీపీదే



**వై రామవరం,పెన్ పవర్, అక్టోబర్ 15 :** కల్తీ మద్యం పాపం ఆనాడు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం దే నని వై రామవరం మండల టిడిపి అధ్యక్షుడు పొత్తూరు కాంతారెడ్డి ఆరోపించారు. మండల కేంద్రమైన వైరామవరం లో బుధవారం పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కాంతరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు ఆధ్వర్యంలో ఏజెన్సీలో జే బ్రాండ్ మద్యం ఏరులై పారించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆన్లైన్ అమ్మకాలు చేస్తున్నామని అధిక ధరలకు అమ్మి ఆఫ్ లైన్ అమ్మకాలు సంగతి మర్చిపోయారా అన్నారు. దసలవారీగా మద్యాన్ని నిషేధిస్తామని చెప్పి జే బ్రాండ్ మద్యం అమ్మకాలు సాగించిన సంగతి ప్రజలకు గుర్తే వుండే ఉందని అన్నారు. ప్రస్తుతం నకిలీ మద్యం తయారు చేస్తూ పట్టుబడిన మధుసూదన్ రావు వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ అనుచరుడని గుర్తు చేశారు. ఇటువంటి తప్పులు చేస్తూ కూటమి ప్రభుత్వంపై బురద చల్లడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కే చిన్నాలు దొర, యూనిట్ ఇంచార్జ్ కుప్ప శ్రీను, ఇంచార్జ ఎం వెంకటేశ్వర్లు, కే లక్ష్మణరావు, కే సుబ్బన్న దొర,సిహెచ్ బుల్లి దొర, కే నాగేశ్వరరావు, పి గంగరాజు పాల్గొన్నారు.

# అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం..






**అడ్డతీగల ,పెన్ పవర్, అక్టోబర్15:** అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో బుధవారం సిపిఆర్ ఎలా చేయాలి అన్నదానిపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఎవరైనా ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి,నివారణ చర్యలు తీసుకోవాలి అనే అంశంపై అవగాహనకల్పించారు.కార్యక్రమంలో డాక్టర్ శ్రీహర్ష సి పి ఆర్ ఎలా చేయాలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి నేర్పించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కౌన్సిలర్ నారే. వాసు మాట్లాడుతూ, సిపిఆర్ యొక్క అవస్యకతను వివరించారు.ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలి, వాటిని ఎలా అధిగమించాలి అనే వాటి గురించి వివరించారు. అనంతరం అవగాహనా ర్యాలీ హాస్పిటల్ ఆవరణలో చేసారు. ఈ కార్యక్రమం లొ హాస్పిటల్ స్టాఫ్, హెడ్ సిస్టర్, దేవుడు, ఊహ, సునీత, విజయ, శానిటేషన్ స్టాఫ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధికారుల ఆదేశాల కాఫీ రైతులకు నష్టపరిహారం చెల్లింపు!

- రిలే నిరాహార దీక్షను విరమించుకోవాలన్నా ఎమ్మార్వో
- నష్టపరిహారం తగ్గింపుతో ఆందోళనలో రైతులు

**గూడెం కొత్త వీధి, పెన్ పవర్,అక్టోబర్ 15:** పెదవలస-రంపుల ప్రాంతాల్లో ఎన్ హెచ్ 516ఈ రహదారి నిర్మాణం కారణంగా తమ కాఫీ తోటలను కోల్పోతున్న కాఫీరైతులు గత కొద్ది రోజులుగా చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు గూడెం కొత్త వీధి తహసీల్దార్ హెచ్ అన్నాజీ రావు వెళ్లి రైతులతో మాట్లాడారు.గత నెల 8వ తేదీన ఇచ్చిన హామీ మేరకు ఐటీడీఏ పీవో పాడేరు వారు రైతుల కాఫీ మొక్కలు,చెట్ల నష్టపరిహారం చెల్లింపుకు సంబంధించి డిమాండ్ నోటీసులను రైజ్ చేసి, నేషనల్ హైవేస్ అధికారులకు పంపించారు. ఈ మేరకు త్వరలోనే రైతులకు పరిహారం చెల్లింపులు జరగనున్నాయని వెల్లడించాయి.ఈ పరిణామాల నేపథ్యంలో, సదరు విషయాన్ని రైతులకు తెలియజేసి, నిరాహార దీక్షను విరమించుకోవాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు. రహదారి నిర్మాణం వలన భూములు, కాఫీ తోటలు కోల్పోయిన రైతుల సమస్య పరిష్కార దిశగా అడుగులు వేయడం జరిగిందని తెలిపారు. అయితే కాఫీ తోటల రైతులకు నష్టపరిహారం గతంలో ప్రకటించిన మాదిరిగా కాకుండా నష్టపరిహారం తగ్గించటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాణిజ్య పంట అయిన కాఫీ మొక్కలకు తక్కువ పరిహారం అందించటం భావ్యం కాదని రైతులు వాపోతున్నారు.ఈ కార్యక్రమంలో కాఫీ తోటలను కోల్పోతున్న పెదవలస చాపరాతి పాలెం గ్రామస్తులు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రణాళికలో గందరగోళం

**కరీంనగర్, అక్టోబరు 15, పెన్ పవర్:** తెలంగాణలో దేవాలయాల పునర్నిర్మాణం అంటేనే రాజకీయాలు, భక్తుల మనో భావాలు ముడిపడి ఉంటాయి. గత ముఖ్యమంత్రి కేసీఆర్.. యాదగిరిగుట్టను యాదాద్రిగా పునర్నిర్మించారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా అన్నింటిని ప్రణాళికాబద్ధంగా అధిగమిస్తూ ముందుకు సాగారు. చివరకు పూర్తి చేశారు. అయితే తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి వేములవాడ ఆలయ అభివృద్ధికి పూనుకున్నాడు. కానీ యాదగిరి తరహాల్లో కాకుండా అడ్డదిడ్డంగా సాగుతున్నాయి. దీంతో మంచి పేరు వస్తుందనుకున్న కాంగ్రెస్ సర్కార్‌కు ఆదిలోనే ఆటంకాలు తప్పడం లేదు.బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు(కేసీఆర్) హయాంలో యాదగిరిగుట్టను దాదాపు రూ.1,600 కోట్లతో అభివృద్ధి చేశాడు. మొత్తం రూపురేఖలే మార్చేశాడు. అథారిటీ ఏర్పాటు చేసి, తన ఆధీనంలోనే పనులు జరిగేలా చూశాడు. గుట్ట కింద పుష్కరిణి, కల్యాణమండపాలు, విల్లాలు లాంటివి కట్టి ఆధునికంగా తీర్చిదిద్దాడు. ముఖ్యంగా బాలాలయం నిర్మించి, విగ్రహాలను తరలించి, పూజలు ఆగకుండా పునర్నిర్మాణం చేశాడు. ఇది శాస్త్రోక్తంగా అభినందనీయం. ఇదే సమయంలో స్తంభాలపై తన చిత్రాలు, పథకాల ప్రకటనలు పెట్టడం రాజకీయ రంగు పునుముకుంది. భక్తుల సదుపాయాలు కొన్ని చోట్ల లోపించాయి, నాణ్యత సమస్యలు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. పేదల దేవుడిని ధనికుల స్థలంగా మార్చేశాడన్న విమర్శలు వచ్చాయి. ప్రారంభోత్సవాన్ని పార్టీ కార్యక్రమంగా చేశాడు, గవర్నర్‌ను అవమానించినట్టు జరిగింది. అయినా, మొత్తంగా చూస్తే సంకల్పం బలంగా ఉండటంతో పని సాఫీగా సాగింది.కేసీఆర్ యాదగిరిగుట్టపై ఫోకస్ పెట్టి, వేములవాడ, భద్రాచలం లాంటి శైవ%–%వైష్ణవ క్షేత్రాలను పట్టించుకోలేదు. వేములవాడకు ఏటా వంద కోట్ల చొప్పున రూ.500 కోట్లు ఇస్తానని చెప్పాడు. భద్రాచలం రాములవారి కళ్యాణినికి ముత్యాల తలంబ్రాలు తీసుకువెళ్లి మరచిపోయాడు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం వేములవాడ ఆలయ అభివృద్ధికి రూ.200 కోట్లు కేటాయించింది. ఇది మంచిపరిణామం. ప్రభుత్వానికి ప్లస్ అవుతుంది. కానీ అమలులో గందరగోళం ప్రధానం. బాలాలయం కట్టకుండా భీమేశ్వరాలయంలోకి



మూర్తులను మార్చడం శృంగేరి పీఠం సలహా పేరిట జరుగుతోంది. కోడె మొక్కులు ఎక్కడ చెల్లించాలని భక్తులు గందరగోళపడుతున్నారు. స్థానికులు, రాజకీయవేత్తలు అభ్యంతరాలు చెబుతున్నారు. ఈవో ఒక మాట, కమిషనర్ మరొకటి, లోకల్ నాయకులు ఇంకోటి %–% ఎవరికీ స్పష్టత లేదు. ఇప్పుడు ఎల్ఈడీ స్క్రీన్లు పెట్టి శివయ్య దర్శనం కల్పిస్తామంటున్నారు. గర్భాలయంలో శివయ్యకు పూజలు ఆగవంటున్నారు.అభివృద్ధి పేరిట రోడ్ విస్తరణకు వందకు పైగా భవనాలు కూల్చేశారు. నెలన్నర గడిచినా టెండర్లు లేవు, పనులు మొదలు కాలేదు. శిథిలాల మధ్య వ్యాపారులు తలపట్టుకుని కూర్చున్నారు. ఇది ప్రణాళిక లోపానికి నిదర్శనం.

ముందు కూల్చి, తర్వాత ఆలోచన..

ఆలయ అభివృద్ధి పట్టించుకోవాల్సిన బాధ్యత మంత్రి కొండా సురేఖది. కానీ ఆమె వరంగల్‌పై ఫోకస్ పెట్టింది. మేడారం సమ్మక్క, సారలమ్మ భద్రకాళి గుడి సమస్యలపైనే దృష్టి పెడుతున్నారు. దీంతో చివరకు సీఎం రేవంత్‌రెడ్డి కూడా మంత్రి తీరుపై సీరియస్ అయ్యారు.

రేవంత్ ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో అడుగు వేసింది కానీ, అమలు దిక్కుతెలియకుండా సాగుతోంది. యాదగిరిగుట్టలా స్పష్టత, శాస్త్రోక్తం పాటిస్తే భక్తులు సంతోషిస్తారు. ఇప్పుడు సరిచేసుకుంటే మంచి పేరు వస్తుంది, లేకపోతే మరిన్ని విమర్శలు, ఇబ్బందులు తప్పవు.

# కొత్త ఇంచార్జీ రచ్చ

**నల్గొండ, అక్టోబరు 15, పెన్ పవర్:** కాంగ్రెస్ సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం తర్వాత సూర్యాపేట నియోజక వర్గ ఇన్‌చార్జ్ పదవి కోసం కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు మొదలైంది. రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తమ్ రెడ్డిని సూర్యాపేట నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా ప్రకటించాలని ఆయన అనుచరులు కోరుతున్నారు. %ఐజజ% అధ్యక్ష ఎన్నికల కోసం %ూ×జజ% పరిశీలకులు తెలంగాణలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్వోత్తమ్ రెడ్డిని సూర్యాపేట ఇన్‌చార్జ్‌గా ప్రకటించాలని కోరుతూ రెండు రోజుల క్రితం గాంధీభవన్‌లో ఆయన అనుచరులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.ఇటీవల రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అయితే సర్వోత్తమ్ రెడ్డి వర్గానికి పోటీగా పటేల్ రమేష్ రెడ్డి అనుచరుల గాంధీభవన్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు అసెంబ్లీ ఎన్నికల్లో చివరి నిముషం వరకు సూర్యాపేట టికెట్ కోసం ప్రయత్నించినా పటేల్ రమేష్ రెడ్డికి దక్కలేదు. ఆయన



స్థానంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డికి టికెట్ దక్కినా ఆయన గెలవలేకపోయారు. రెండుసార్లు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లను త్యాగం చేసిన.. పటేల్ రమేష్ రెడ్డికి ఇన్‌చార్జ్ ఇవ్వాలని అనుచరులు గాంధీభవన్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో సూర్యాపేట ఇన్‌చార్జ్‌గా ఎవరిని నియమిస్తారనే అంశం ఆసక్తికరంగా మారింది.

# ఘనంగా పోషణ మాసోత్సవం




**హుజురాబాద్, అక్టోబర్ 14 పెన్ పవర్:**

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశే వివిధ స్టాళ్లను ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ నిషేదంపై అవగాహన కల్పిస్తూ వివిధ వేషదారణల్లో చిన్నారులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులకు వ్యాసరచన, రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పోషణమాసోత్సవాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జరుగుతున్నాయని అన్నారు. పిల్లలు, గర్భిణీలు, మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లు ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. తెలంగాణలో 67 శాతం మంది బియ్యాన్ని మాత్రమే ఆహారంగా తీసుకుంటురాని అన్నారు. ఈ విషయాన్ని ఐసీఎంఆర్ ఇటీవల విడుదల చేసిన రిపోర్టులో పేర్కొందని అన్నారు. మినరల్స్, కొవ్వు
పదార్థాల కూడా అవసరమని అన్నారు. అలాగే, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. కార్యక్రమ అనంతరం, వ్యాసరచన, ఆటల పోటీలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు, ఏసీపీ వీ మాధవి, డీడబ్ల్యూవో సరస్వతి, సీడీపీఓ సుగుణ, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ నారాయణ రెడ్డి, డిప్యూటీడీఎంహెచ్వో డాక్టర్ చందు, డాక్టర్ మౌనిక, మున్సిపల్ అధికారులు, ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, మెప్మా సభ్యులు, మెడికల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైలులో మహిళపై ఆత్యాచారం, దోపిడి

**హైదరాబాద్ పెన్ పవర్:** గుంటూరు నుంచి పెద్దకూరపాడు మధ్య రైలులో మహిళపై అత్యాచారం జరిగింది. రాజమహేంద్రవరంలో బాధిత మహిళ సంత్రగచి ప్రత్యేక ట్రైన్ ఎక్కింది. రైలు గుంటూరుకు చేరుకునేసరికి సదరు బోగీ మొత్తం ఖాళీఅయింది. అక్కడ ఒక వ్యక్తి రన్నింగ్ ట్రైన్ లో మహిళ భోగిలోకి ప్రాధేయపడి ఎక్కాడు. ఒంటరిగా ఉన్న మహిళపై 40ఏళ్ల వ్యక్తి కత్తితో బెదిరించాడు. హ్యాండ్ బ్యాగ్, సెల్ ఫోన్ లాక్కొని, డబ్బులు లాక్కొని అత్యాచారంచేసాడు. బాధితురాలపై ఆత్యాచారం చేసిన వ్యక్తి పెద్దకూరపాడు స్టేషన్ వద్ద దిగి పారిపోయాడు. బాధిత మహిళ చర్లపల్లికి రాగానే నేరుగా సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రైల్వే పోలీసులు కేసునమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నారు.

## ఎర్ర చందనం దుంగలను రవాణా చేస్తున్న కారుకి ప్రమాదం నిందితులు పరారీ

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎర్ర చందనం తరలిస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి పల్టీలు కొట్టి లోయలో పడింది. కారులో 9 ఎర్రచందనం దుంగలు, కారును వదిలి నిందితులు పారిపోయారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంపలమనేరు చిత్తూరు జాతీయ రహదారిపై కాటప్పగారిపల్లె రోడ్డు సమీపంలో బుధవారం ఉదయం ఘటన జరిగింది. డివైడర్ను ఢీ కొట్టి రోడ్డు అటు వైపు కు దూసుకెల్లడంతో కొరివారిపల్లి నుండి బంగారుపాళ్యం వైపుద్విచక్రవాహనంలో వెళుతున్న వెంకటస్వామిను ఢీకొనడంతో అతనికి గాయాలు అయ్యాయి. కారు రోడ్డు పక్కన లోయలో పడడంతో కారులో ఉన్న ఎర్రచందనం స్మగ్లర్లు పరార్ అయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్నబంగారుపాళ్యం పోలీసులు ద్విచక్ర వాహనాన్ని, కారు, కారులో ఉన్న ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నరు.

# బదిలీపై వెళ్తున్న జేసీ రాహుల్ మీనాకు ఘన వీడ్కోలు..



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు కమిషనర్ గా బదిలీపై వెళ్తున్న కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు జిల్లా అధికారి యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికారు.మంగళవారం రాత్రి కాకినాడ కలెక్టరేట్లోజేసీ రాహుల్ మీనా కు వీడ్కోలు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, అసిస్టెంట్ కలెక్టర్ మనీష, జిల్లా స్థాయి అధికారులు అన్ని మండలాల తహశీల్దార్లు ఈ సందర్భంగా రాహుమీనాను ఘనంగా సత్కరించారు.కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ గా 16 నెలల పాటు ఉత్తమ సేవలు అందించారని కొనియాడారు.

## అద్దేపల్లి జనార్ధన్ ఇంటికి సిట్ అధికారులు

**హైదరాబాద్ పెన్ పవర్:** కల్తీ మద్యం కేసులో సిట్, ఎక్సైజ్ స్థానిక ఇబ్రహీంపట్నం పోలీసులు అద్దేపల్లి జనార్ధన్ ఇంటికి వచ్చారు. జనార్ధన్ కుటుంబ సభ్యులను సిట్ అధికారులు విచారించారు. పలు కోణాలలో ఎంక్వైరీ చేసినట్లు సమాచారం.ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయి అనే కోణంలో కూడా విచారణ జరుగుతున్నట్లు సమాచారం. అద్దేపల్లి జనార్దన్, జగన్మోహన్ రావు ఇళ్లలో అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. లాప్ టాప్ లో, కీలక ఆధారాలు
సేకరించే పని లో అధికారులు వున్నారు.

# గూగుల్ రాకతో మారనున్న విశాఖ రూపురేఖలు

**హైదరాబాద్ పెన్ పవర్:** గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చింది.. ఇప్పుడు గూగుల్ పెట్టుబడులతో విశాఖ రూపురేఖలు మార్చబోతుందని మంత్రి లోకేష్ అన్నారు. బుధవారం అయన మీడియాతో మాట్లాడారు.ంత్రి మట్లాడుతూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద ఏపీకి పరిశ్రమలు తరలివస్తున్నాయి.. కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదు.. ఏఐకి సంబంధించిన అనేక కంపెనీలు విశాఖకు వస్తున్నాయి. గూగుల్ పెట్టుబడివల్ల లక్ష మందికిపైగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయని అన్నారు.ెప్టెంబర్–2024లో గూగుల్ ప్రతినిధులు విశాఖ వచ్చినప్పుడు వారితో సమావేశమయ్యాను.. గూగుల్ ప్రతినిధులకు డేటా సెంటర్ స్థలాన్ని చూపించాం. ఇది జరిగిన నెలరోజుల్లో యూఎస్కు వెళ్లి గూగుల్ క్లౌడ్‌నాయకత్వాన్ని కలిశాను.. 2024 నవంబర్లో గూగుల్ ప్రతినిధులు సీఎం చంద్రబాబును కలిశారు. ఇదే అంశంపై ప్రధాని మోదీ, కేంద్రమంత్రి నిర్మలతో సీఎం చంద్రబాబు అనేకసార్లు భేటీ అయ్యారు.. అనేక చర్చల తర్వాతఇంత పెద్ద పెట్టుబడి సాధ్యమైంది. భారీ పెట్టుబడులపై అన్నిచోట్ల చర్చలు జరుగుతున్నాయని లోకేష్ వెల్లడించారు.

## జూబ్లీహిల్స్ లో మాస్ నామినేషన్స్...

**హైదరాబాద్, అక్టోబరు 15,పెన్ పవర్:** విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ మహానగరానికి మరో మణిహారంగా రీజినల్ రింగ్ రోడ్డును ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పించాయి. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం సంగారెడ్డి, నర్సాపూర్, తూప్రాన్, జగదేవపూర్, ప్రజ్ఞాపూర్, గజ్వేల్, భువనగిరి మీదుగా చౌటుప్పల్ వరకు ఆరు ప్యాకేజీల్లో 161 కిలోమీటర్ల మేర సాగనుంది. దక్షిణ భాగం చౌటుప్పల్ నుంచి ఆమనగల్, షాద్‌నగర్, చేవెళ్ల మీదుగా సంగారెడ్డి వరకు (189 కిలోమీటర్లు) నిర్మాణం కానుంది. ఉత్తర, దక్షిణ భాగాలు కలిపి 340 కిలోమీటర్ల మేర రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం కానుంది.
రీజినల్ రింగు రోడ్డు నిర్మాణంతో భూములను కోల్పోతున్న రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్‌ను మార్చడంతో పాటు నష్టపరిహారాన్ని కూడా పెంచాలని డిమాండ్‌తో ట్రిపుల్ ఆర్ బాధిత రైతులు ఆందోళన బాట పట్టారు. ముఖ్యంగా..రింగు రోడ్డు అలైన్‌మెంట్‌ను ప్రస్తుత ఓఆర్ఆర్ నుంచి సుమారు 60 కిలోమీటర్ల దూరంలోకి మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. రైతులు తాము తరతరాల నుంచి సాగు చేసుకుంటున్న భూముల, ఇళ్లను కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలైన్మెంట్‌కు సంబంధించిన ఇటీవల హెచ్ఎండిఏ విడుదల చేసిన నోటిఫికేషన్‌పై రైతుల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హెచ్ఎండీఏ కార్యాలయం ఎదుట బాధిత రైతులు ఆందోళనలు కూడా చేశారు. అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్ల స్వీకరణ 13వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఉంది. ఇప్పటికే నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. రాష్ట్రానికి %===% లైఫ్‌లైన్ కానుందని ప్రభుత్వం అంటుండగా, బాధిత రైతులు మాత్రం తమ డెత్‌లైన్‌గా భావిస్తున్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో.. ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్‌ను మార్చడంతో పాటు నష్టపరిహారాన్ని కూడా పెంచుతామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంపై బాధిత రైతులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. రీజినల్ రింగు రోడ్డు పరిధిలోని అన్ని గ్రామాల్లో జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భూనిర్వాసితులంతా పెద్ద ఎత్తున నామినేషన్లు వేసి తమ నిరసనను తెలియజేయాలని ప్రణాళికలు రూపొందించారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడడంతో బాధిత రైతులు తమ వ్యూహాన్ని మార్చుకున్నారట. తమ వాణినీ బలంగా వినిపించేందుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను వేదికగా ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. ఈ ఉప ఎన్నికల్లో భూనిర్వాసితులు నామినేషన్లు వేయడం ద్వారా తమ సమస్య తీవ్రతను రాష్ట్ర,జాతీయ స్థాయి దృష్టికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికను వేదికగా చేసుకుని ట్రిపులార్ ఆలైన్‌మెంట్‌తో ఎండగట్టాలనే యోచనలో రైతులు ఉన్నారు. గతంలో ఫ్లోరైడ్ సమస్యను జాతీయ స్థాయి దృష్టికి తీసుకువెళ్లేందుకు 1996 పార్లమెంట్ ఎన్నికల్లో జలసాధన సమితి.. 480 మంది అభ్యర్థులను బరిలో దింపింది. అసాధారణంగా అభ్యర్థులు బరిలో ఉండడంతో నెల రోజులపాటు ఎన్నిక వాయిదా పడింది. గతంలో పసుపు బోర్డు కోసం బీజేపీ ఎంపీ అర్వింద్ కుమార్‌కు వ్యతిరేకంగా నామినేషన్లు వేశారు. ఇదే స్ఫూర్తితో జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో 200 మంది బాధిత రైతులు నామినేషన్లు వేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. మరోవైపు కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలోని రేవంత్ సర్కారు తమ ఆవేదన అర్థం కావాలంటే ఎన్నికల్లో పోటీ చేయడమే సరైన నిర్ణయంగా భావిస్తున్నారు. భూనిర్వాసితులు ఏకకాలంలో పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేయడానికి సిద్ధమవుతుండటం రాష్ట్ర ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి ఒక సవాలుగా మారే ఛాన్స్ ఉంది. రైతుల సమస్యపై ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుంది. ఈ నామినేషన్ల ప్రక్రియను ఎలా ఎదుర్కొంటుందనేది ప్రస్తుతం ఉత్కంఠగా మారింది

## ఎన్ హెచ్ పై హ్యామ్ పద్ధతిలో రోడ్లు

**హైదరాబాద్, అక్టోబరు 15,పెన్ పవర్:** తెలంగాణ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఊపిరి నింపింది. హ్యామ్ విధానంలో పలు కొత్త జాతీయ రహదారుల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మొత్తం రూ.25,661 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 431 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుల్లో కేంద్రం 40 శాతం, నిర్మాణ సంస్థలు 60 శాతం నిధులు వెచ్చించనున్నాయి.కేంద్రం దేశవ్యాప్తంగా 124 జాతీయ రహదారుల నిర్మాణాన్ని ఆమోదించింది. మొత్తం రూ.3.45 లక్షల కోట్లతో 6,376 కిలోమీటర్ల రహదారుల పనులు చేపట్టే ప్రణాళిక రూపొందించారు. వీటిలో తెలంగాణకు చెందిన ఐదు ప్రధాన మార్గాలకు చోటు దక్కింది.అర్మూర్%-%జగిత్యాల, జగిత్యాల%-%మంచిర్యాల్ మార్గాలను నాలుగు లేన్లుగా విస్తరించనున్నారు. అలాగే జగిత్యాల%-%కరీంనగర్ మధ్య రహదారి విస్తరణ కూడా ఈ జాబితాలో ఉంది. హైదరాబాద్ ట్రిపుల్ ఆర్, హైదరాబాద్%-%పనాజీ సెక్షన్‌లోని మహబూబ్ నగర్ నుంచి రాయచూర్ వరకు ఉన్న ఎన్‌హెచ్%-%167 రహదారికి కూడా నిధులు కేటాయించారు.
హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణానికి రూ.15,627 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ 160 కిలోమీటర్ల రహదారిని జాతీయ రహదారిగా గుర్తించి ఎన్‌హెచ్%-%161ఏఏగా నిర్ణయించారు.మహబూబ్ నగర్ నుంచి కర్ణాటక సరిహద్దులోని గూడెబల్లూరు వరకు 80 కిలోమీటర్ల మార్గాన్ని రూ.2,662 కోట్లతో ఫోర్ లేన్‌గా విస్తరించనున్నారు. జగిత్యాల%-%మంచిర్యాల్ రహదారికి రూ.2,550 కోట్లు, అర్మూర్%-%జగిత్యాల రహదారికి రూ.2,338 కోట్లు, జగిత్యాల%-%కరీంనగర్ రహదారికి రూ.2,384 కోట్ల నిధులు కేటాయించారు.ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్ర రవాణా వ్యవస్థలో పెద్ద మార్పు రావొచ్చు. ముఖ్యంగా హైదరాబాద్ పరిసర రహదారులు విస్తరించడంతో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది. పరిశ్రమలు, వ్యవసాయం, పర్యాటక రంగాలకు కూడా ఈ రహదారులు కొత్త అవకాశాలను తెరుస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## సాదా బైనామా ప్రక్రియ వేగవంతం

**హైదరాబాద్, అక్టోబరు 15, పెన్ పవర్:** తెలంగాణలో తెల్లకాగితాలపై జరిగిన భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ మళ్లీ ఊపందుకుంది. 2014కు ముందు జరిగిన ఒప్పందాలకు అధికారిక గుర్తింపు లభించనుంది. అయితే పూర్తి ఆధారాలు లేకపోవడం, విక్రేతల అభ్యంతరాలు, ధరల డిమాండ్ వంటి సవాళ్లను రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో తెల్లకాగితాలపై ( సాదాబైనామా ) జరిగిన భూ కొనుగోళ్లను క్రమబద్ధీకరించే ప్రక్రియ మళ్లీ ఊపందుకుంది. దశాబ్దాలుగా పెద్దల సమక్షంలో కొనుగోలు చేసిన భూములకు అధికారిక గుర్తింపు లభిస్తుండటంతో లక్షలాది మంది రైతులు, వారి కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అయితే సుదీర్ఘ కాలం క్రితం జరిగిన ఈ లావాదేవీలకు సంబంధించి పూర్తిస్థాయి ఆధారాలు చూపడంలో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు ఇప్పుడు రెవెన్యూ అధికారుల క్షేత్రస్థాయి విచారణను అత్యంత కీలకంగా మార్చాయి.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 లక్షల ఎకరాలకు సాదాబైనామా ఒప్పందాలు జరిగినట్లు అంచనా. ప్రభుత్వం 2020 అక్టోబరు నుంచి నవంబరు వరకు దరఖాస్తులను స్వీకరించగా.. 8.90 లక్షల అర్జీలు వచ్చాయి. అదే ఏడాది ఆర్వోఆర్–1971 చట్టం రద్దు కావడంతో న్యాయ వివాదం కారణంగా దరఖాస్తుల పరిశీలన నిలిచిపోయింది. ఈ ఏడాది ఆగస్టులో హైకోర్టు దరఖాస్తుల పరిశీలనకు, క్రమబద్ధీకరణకు అనుమతి ఇవ్వడంతో ఈ ప్రక్రియకు మోక్షం లభించింది.ప్రస్తుతం ఆర్వోఆర్ 2025 చట్టం ప్రకారం క్రమబద్ధీకరణ ప్రక్రియ జరుగుతోంది. దీని ప్రకారం, 2014 జూన్ 2వ తేదీకి ముందు తెల్లకాగితాలపై జరిగిన ఒప్పందాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నారు. భూ భారతి చట్టం సెక్షన్–6 ప్రకారం సాదాబైనామా క్రమబద్ధీకరణ అధికారాలు ఆర్డీవోకు కల్పించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి దస్త్రాన్ని ఆర్డీవోకు పంపాల్సి ఉంటుంది. అర్హత ఉన్న వారికి క్రమబద్ధీకరించి పట్టాలు అందజేస్తారు. ఇందులో భాగంగా, కొనుగోలుదారులకు, విక్రయదారులకు నోటీసులు జారీ చేస్తున్నారు.చాలామంది రైతుల వద్ద ఒప్పంద పత్రం మినహా ఇతర పహాణీలు లేదా శిస్తు రసీదులు వంటి పక్కా ఆధారాలు లేవు. 2016 తర్వాత జిల్లాల్లో జమాబందీ నిలిచిపోవడంతో పహాణీల్లోనూ సరైన సమాచారం అందుబాటులో లేకుండా పోయింది. చాలాచోట్ల భూములు కొనుగోలుదారుల ఆధీనంలో ఉన్నా, రెవెన్యూ రికార్డుల్లో మాత్రం విక్రయించిన యజమానుల పేర్లే కొనసాగుతున్నాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఆదిలాబాద్ వంటి జిల్లాల్లో ఈ యజమానులు ఇప్పుడు క్రమబద్ధీకరణకు అభ్యంతరం చెబుతున్నారు.
కొనుగోలు జరిగిన తర్వాత యజమానులు చనిపోయిన కేసుల్లో, వారి కుటుంబ సభ్యులు భూముల క్రమబద్ధీకరణపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. భూముల ధరలు భారీగా పెరిగిన కొన్ని ప్రాంతాల్లో, రికార్డుల్లో యజమానులుగా ఉన్న వ్యక్తులు క్రమబద్ధీకరణకు సహకరించడానికి ఎకరాకు కొంత ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో, రెవెన్యూ అధికారులు సాక్షుల వాంగ్మూలం తీసుకోవడం, క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించడంపైనే ఆధారపడి ఉన్నారు. ఈ క్రమబద్ధీకరణ ప్రక్రియ లక్షలాది మంది రైతులకు అధికారిక హక్కులు కల్పించడంలో ఎంతవరకు విజయవంతమవుతుందో వేచి చూడాలి.


# రిజర్వేషన్లు తేలిన తర్వాతే ఎన్నికలు

**హైదరాబాద్, అక్టోబరు 15, పెన్ పవర్:**
హైకోర్టు బ్రేక్ వేసినా, బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కు తగ్గేదే లేదంటోంది తెలంగాణ ప్రభుత్వం. తాజాగా సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసింది. తెలంగాణలో స్దానిక సంస్దల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 9పై ఇటీల హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. పూర్తి ఆర్డర్ కాపీని పరిశీలించిన తరువాత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న పరిస్దితుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా స్దానిక ఎన్నికలకు వెళితే పరువుపోవడం ఖాయమనే అభిప్రాయంలో హస్తం నేతలున్నట్లు సమాచారం. అలా అని స్దానికసంస్దల ఎన్నికలను వాయిదా వేస్తే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు విషయంలో నష్టపోతామనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.బీసీలకు 42శాతం రిజర్వేన్ల హామీలో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన సర్వే చేపట్టారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సర్వే నివేదిక ఆధారంగా రాష్ట్రంలో బీసీలు 57.6శాతం ఉన్నట్లు లెక్కలు తేల్చారు. ఈ లెక్కల ఆధారంగానే 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జీవో9 విడుదల చేశారు. ఇంతా చేసీ ఇప్పుడు హైకోర్టు తీర్పుతో ఆగిపోతే , చేసిందంతా వృథా అని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికలకు వెళితే రిజర్వేషన్ల తంటా, కాదని వదిలేస్తే నిధుల కొరత. ఇవి రెండూ కాకుండా ముచ్చటా మూడో ఆప్షన్ బెస్ట్ అని భావించింది రేవంత్ సర్కార్. సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ వేయడం ద్వారా హైకోర్టు ఇచ్చిన స్టే ఎత్తివేయడంతోపాటు 42శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించ్చేందుకు వ్యూహాత్మకంగా ముందుకెళుతోంది.ఏం చేద్దాం.. సుప్రీం కోర్టులో మళ్లీ ఎదురుదెబ్బ తగలకుండా ఎలా ముందుకెళదామంటూ తాజాగా జూమ్ మీటింగ్ నిర్వహించారు సీఎం, మంత్రులు, పార్టీ ముఖ్యనేతలు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయ్లాల్లో భాగంగా ఈరోజు పీసీసీ ఛీఫ్ తోపాటు ఇద్దరు మంత్రులు ఢిల్లీ వెళ్లారు. ఇప్పటికే అడ్వకేట్ జనరల్ తోపాటు న్యాయనిపుణులతో చర్చించిన తరువాత హైకోర్టు తీర్పుపై ఆగాల్సిన అవసరం లేదని భావించినట్లు సమాచారం. రాష్ట్రంలో స్దానిక ఎన్నికల నిర్వహణలో సుప్రీం కోర్టుకు వెళ్లడం సరైన నిర్ణయమని న్యాయనిపుణులు ఇచ్చిన సలహాల ఆధారంగా స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఎస్సీ 15, ఎస్టీ 10 ,బీసీలకు 25 శాతం రిజర్వేషన్లు ఇస్తూ స్దానిక సంస్దల ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు స్పష్టం




చేసిన విషయం తెలిసిందే. అయితే ఈరోజు స్పెషల్ లీవ్ పిటీషన్ పై సుప్రీం కోర్టు ఎలా స్పందింస్తో చూసిన తరువాత , సుప్రీం తీర్పుపై ఈనెల 16వ తేదిన మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి, తదుపరి కార్యచరణపై చర్చించాలని భావిస్తోంది. అన్ని కులాలకు కలపి 50శాతంకు మంచి రిజర్వేషన్లు దాటరాదని అనేక కేసుల్లో ఇప్పటికే సుప్రీం కోర్టు తెలిపింది. అయితే బీసీలకు రిజర్వేషన్లు పెంచే క్రమంలో కమిషన్ ఏర్పాటు చేయడం, బీసీ లెక్కలు సర్వే ఆధ్ధారంగా తేల్చడం ఇక్కడి వరకూ పద్దతి ఫాలో అయిన ప్రభుత్వం , మూడో చిక్కుముడి వద్దే ప్రస్తుతం ఆగిపోంది. అదే కొత్త రిజర్వేషన్ల మొత్తం ఏకంగా 67శాతానికి చేరుతున్నాయి. 50శాతం దాటకూడదని సుప్రీం చెప్పింది. ఈ చిక్కుముడి వీడేందుకు న్యాయసలహాలను తీసుకుని , తమ వాదనలు సుప్రీం సమర్దించే లెక్కలతో ఈసారి పక్కాగా ముందుకెళుతోంది తెలంగాణ ప్రభుత్వం.ఇదిలా ఉంటే అధికార పార్టీ బీసీ నేతలల్లో మాత్రం స్దానిక ఎన్నికలకు వెళ్లామంటే అది బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే అనే పట్టుదల కనిపిస్తోంది. లేదంటే ఇంతా చేసి ఇతర పార్టీలకు విమర్శనాస్త్రాలు మనమే ఇచ్చినట్లవుతుందని భావిస్తున్నారు.రిజర్వేషన్లపై ప్రభుత్వం పాట్లు ఇలా ఉంటే, స్దానిక ఎన్నికలు ఆపాల్సిన పనిలేదని, 42శాతంలో బీసీలకు ఇప్పటికే ఉన్న 25శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తూ మిగతా 17శాతం జనరల్ కేటాయించి ఎన్నికలు నిర్విహించుకోవచ్చని హైకోర్టు తీర్పులో స్పష్టం చేసిన నేపధ్యంలో ఎన్నికల కమిషన్ ముందుకెళ్లే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే స్దానిక ఎన్నికల నిర్వహణ ఆలస్యం జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఇంకా మరింత సాగదీయడం సరికాదని భావించిన ఎన్నికల సంఘం హైకోర్టును సంప్రదించిన తరువాత ఎన్నికల ప్రక్రియ తిరిగి ప్రారంభించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.


# కవితది ఉద్యమ పార్టీయేనా..



**హైదరాబాద్, అక్టోబరు 15,పెన్ పవర్:** కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడంతో భవిష్యత్ కార్యాచరణపై ఆమె తన సన్నిహితులతో చర్చించినట్లు తెలిసింది. తనను బీఆర్ఎస్ లోకి తిరిగి తీసుకోవాలని ప్రయత్నించినా తాను చేరబోనని ప్రకటించిన కవిత ప్రస్తుతం పూర్తి స్థాయి జాగృతి నేతగా మారిపోయారు. ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామాను ఆమోదించినా ఆమోదించకపోయినా ఆ పదవి లేనట్లుగానే ఉన్నారు. ఇప్పుడు తెలంగాణ జాగృతిని బలోపేతం చేసుకునేందుకు కార్యవర్గాన్ని నియమించుకుంటూ వెళుతున్నురు. . జిల్లాల వారీగా క్షేత్రస్థాయిలో క్యాడర్ ను రెడీ చేసుకుంటున్నారు. అయితే ఇప్పటి వరకూ ఆమె జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటించలేదు. అలాగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోటీకి కూడా దూరంగా ఉన్నట్లు కనపడుతుంది.తెలంగాణ జాగృతిలో ముఖ్యమైన నాయకులు ఎన్నికల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి పోటీ చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవవచ్చని వారు అంచనా వేసుకుని కవిత వెంట తిరుగుతున్నారు. అదే సమయంలో తెలంగాణ జాగృతి సంస్థలో పదవులన్నింటినీ మైనార్టీలు, గిరిజనులకే కేటాయిస్తున్నారు. ప్రధాన పదవుల్లో వారినే నియమిస్తుండటంతో కవిత లక్ష్యం వేరేలా ఉందా? అన్న సందేహం తలెత్తుతుంది. ఇంత కాలం వారికి ఏ పార్టీలోనూ రాజకీయ ప్రాధాన్యత దక్కడంలేదని అంటున్నారు. అందుకే తాను ప్రాధాన్యం ఇస్తున్నానని కవిత చెబుతున్నప్పటికీ బీసీ రిజర్వేషన్ల ఉద్యమం కోసం తాను పని చేస్తానని కల్వకుంట్ల కవిత పదే పదే ప్రకటించుకుంటున్నారు. అయితే తెలంగాణ జాగృతి సంస్థను కేవలం ఉద్యమ సంస్థగానే ఉంచుతారా? రాజకీయ పార్టీగా ప్రకటిస్తారా? అన్న చర్చ వారి అనుచరుల్లో ప్రారంభమయింది. ఇప్పటి వరకూ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు చేస్తున్నారే తప్పించి బీఆర్ఎస్ నాయకత్వంపై మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. అలాగని గత కొద్ది రోజుల నుంచి హరీశ్ రావు, సంతోష్ రావు వంటి వారిపై కూడా విమర్శలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ విషయాలన్నీ బేరీజు వేసుకుని కల్వకుంట్ల కవితకు తిరిగి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నుంచి పిలుపు వచ్చే అవకాశముందని అంటున్నారు. రాజకీయ పార్టీగా ప్రకటించి ఉంటే కల్వకుంట్ల కవితపై కొంత నమ్మకం ఉండేదని, అలా కాకుండా ఇంకా ఉద్యమ సంస్థగానే ఉంచడంతో బీఆర్ఎస్ వ్యూహంలో భాగంగానే జరుగుతుందా? అన్న అనుమానాలు మాత్రం అందరిలోనూ కలుగుతున్నాయి.

# గ్రేడ్ మీ ఏఐ సాఫ్ట్ వేర్ తో పేపర్ కరెక్షన్

**హైదరాబాద్, అక్టోబరు 15, పెన్ పవర్:**
పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ఎగ్జామ్ పేపర్ లు దిద్దడం టీచర్ లకు ఒక పరీక్ష లాగా ఉంటుంది. కానీ ఇప్పుడు ఉపాధ్యాయులతో అవసరం లేదు. అత్యాధునికి టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఎగ్జామ్ పేపర్లను కూడా ఏఐ దిద్దుతుంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా హైదరాబాద్ శివరాంపల్లిలోని గాయత్రి హైస్కూల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఏఐ టెక్నాలజీతో ఎగ్జామ్ పేపర్లను దిద్దుతున్నారు.పాఠశాలల్లో విద్యార్థులు రాసే పరీక్ష పత్రాలను ఇక మీదట ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) సహకారంతో దిద్దే సాఫ్ట్‌వేర్ ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చింది. పాఠశాలల్లో పరీక్ష పేపర్లు దిద్దాలంటే ఉపాధ్యాయులకు తలనొప్పిగా ఉండేది. ఎక్కువ సమయం పరీక్షా పేపర్లను దిద్దడానికే కేటాయించాల్సి వస్తుంది. నెల పరీక్షలు మొదలుకొని క్వార్టర్లకీ, హాఫ్ ఇయర్లీ, వార్షిక పరీక్షలకు విద్యార్థులు రాసిన పేపర్లు దిద్దాలంటే ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం మార్కెట్లోకి అత్యాధునిక టెక్నాలజీ అందుబాటు లోకి వచ్చింది. దీంతో ఉపాధ్యాయుల పనిభారం కూడా తగ్గుతోందంటున్నా పాఠశాల నిర్వాహకులు.ఇందుకోసం



%ఃఃఃఃఃప్రత్యేక.ఃఃఃఃఃవఏవ.ఖఆ.ఏశీఏ% అనే టెక్నాలజీని రూపొందించారు. దీని ద్వారా తరగతిలో ఉండే 50 మంది విద్యార్థుల పరీక్ష పత్రాలను రెండు నుంచి ఐదు నిమిషాలలోపు దిద్ది మార్కులు ఇచ్చే విధంగా 'గ్రేడ్ మీ ఏఐ' సాఫ్ట్‌వేర్ పనిచేస్తుంది. పరీక్ష పత్రాలను దిద్ది మార్కులు వేయడమే కాకుండా, ఎక్కడ తప్పు జరిగింది. ఎలా సరిదిద్దుకోవాలో కూడా ఈ సాఫ్ట్‌వేర్ సూచిస్తుంది. దీని ద్వారా ఉపాధ్యాయులకు విద్యార్థుల పరీక్ష పత్రాలను దిద్దడం ఈజీగా మారింది.
శివరాంపల్లిలోని శ్రీగాయత్రి హైస్కూల్లో 'గ్రేడ్ మీ ఏఐ' ద్వారా పరీక్ష పత్రాలను దిద్దే కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టు గా ప్రారంభించారు. విద్యార్థులకు ఇచ్చిన పరీక్ష పత్రాన్ని ఫొటో తీసి అప్లోడ్ చేయాలి. తర్వాత విద్యార్థులు రాసిన జవాబు పత్రాన్ని ఫొటో తీసి అప్ లోడ్ చేస్తే ఒకటి నుంచి రెండు నిమిషాలలోపు జవాబు పత్రాన్ని కరెక్షన్ చేసి మార్కులు ఇస్తుంది. దాంతో పాటు ఎక్కడ పొరపాటు జరిగింది.. ఎలా సరిదిద్దుకోవాలో కూడా సూచిస్తుంది. ఈ విధానం చాలా బాగుందని శ్రీగాయత్రి హైస్కూల్ యాజమాన్యం అంటుంది.అమెరికాకు చెందిన ఉదయ్ మెహతా సారథ్యంలో అర్వాంచ్ అనే కంపెనీ పేరుతో 'గ్రేడ్ మీ ఏఐ' సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశారు. ఆ సాఫ్ట్‌వేర్ ద్వారా పరీక్ష పత్రాలను చాలా సులభంగా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో దిద్దవచ్చంటున్నారు. ప్రపంచ దేశాల్లో ఈ విధానం అందుబాటులో ఉంది. భారతదేశంలో కూడా 'గ్రేడ్ మీ ఏఐ'ను విస్తరిస్తున్నట్లు శ్రీగాయత్రి హైస్కూల్ ప్రతినిధులు తెలిపారు

# దేశంలోనే పెద్ద రైల్వేస్టేషన్..




**అమరావతి, అక్టోబరు 15, పెన్ పవర్:** చంద్రబాబు సీఎంగా ఉంటే అంతే.. భారీ ప్రాజెక్టులు.. కొత్త కొత్త రంగాలు.. పరిశ్రమల, పెట్టుబడులు.. దీనికైతే కొదవ ఉండదు. విజనరీ అని అందుకే అంటారు. ముందుగానే ఆలోచించుకొని చంద్రబాబు చేస్తోన్న ఈ పనులు ఏపీ రూపురేఖలే మార్చబోతున్నాయి.ఇప్పటికే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ తో ఏఐ హబ్ ను ఏర్పాటు చేయబోతున్న చంద్రబాబు ఇప్పుడు దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్ ను కేంద్రం సాయంతో ఏపీలో నెలకొల్పబోతుండడంతో మన అందరికీ గర్వకారణంగా మారింది..భారత రైల్వే చరిత్రలో ఒక నూతన అధ్యాయం రూపుదిద్దుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి సమీపంలో దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర అభివృద్ధి దిశలో ఇది ఒక కీలకమైన మైలురాయిగా భావిస్తున్నారు.ఈ ప్రతిష్ఠాత్మక రైల్వే స్టేషన్ డిజైన్ అమెరికాలోని న్యూయార్క్ గ్రాండ్ సెంట్రల్ టెర్మినల్, లండన్ సెయింట్ పాంక్రాస్ వంటి ప్రపంచ ప్రసిద్ధ కేంద్రాల నమూనాలో రూపొందించబడుతోంది. ఎయిర్‌పోర్ట్ తరహాలో అత్యాధునిక టెర్మినల్స్, సౌకర్యాలతో స్థాపించనున్న ఈ స్టేషన్ సుమారు 1,500 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడనుంది. మొత్తం 24 ప్లాట్‌ఫామ్స్, 4 టెర్మినల్స్ ఉండగా, రోజుకు దాదాపు 3 లక్షల ప్రయాణికులు ఈ స్టేషన్ ద్వారా రాకపోకలు సాగించే అవకాశం ఉంది.

ఈ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 2,245 కోట్లు కేటాయించింది. రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణలో భాగంగా 57 కిలోమీటర్ల బ్రాడ్ గేజ్ లైన్, అలాగే 3.2 కిలోమీటర్ల మేర కృష్ణా నదిపై కొత్త బ్రిడ్జ్ నిర్మాణం ప్రణాళికలో ఉంది. చెన్నై, కోల్కతా, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన మెట్రో నగరాలతో నేరుగా రైల్వే లింకులు ఏర్పాటు చేయడం ద్వారా అమరావతి దేశవ్యాప్తంగా కీలక ట్రాన్సిట్ హబ్‌గా ఎదగనుంది.రాజధాని ప్రాంతంలో ఏర్పడనున్న ఈ ప్రాజెక్టు 2%-%3 సంవత్సరాల్లో పూర్తి కానుంది. రానున్న కాలంలో ఈ కొత్త రైల్వే స్టేషన్ ప్రాంతీయ రవాణా, వ్యాపార వృద్ధి, ఉపాధి అవకాశాలకు గణనీయమైన ఉత్సాహాన్ని అందిస్తుందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల ఏర్పాటు ద్వారా అమరావతి నగరం దేశంలోని ఆధునిక రైల్వే నెట్‌వర్క్‌లో ఒక కీలక కేంద్రంగా రూపుదిద్దుకోనుందనే విశ్లేషణ నిపుణులది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్టు, సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన "విశ్వ స్థాయి నగరం %-% అమరావతి" స్వప్నానికి కొత్త ఊపు తీసుకురానుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇది ఒక చారిత్రాత్మక మౌలిక సదుపాయాల బహుమతిగా నిలిచిపోనుంది.

# ఉత్తరభారతంలో పెరుగుతున్న పారిశ్రామిక ప్రముఖులు

**ముంబై, అక్టోబరు 15, పెన్ పవర్:**
భారత దేశంలో 2025 సంవత్సరానికి సంపన్నుల జాబితా విడుదలైంది. ఏటా ఫోర్బ్స్ సంస్థ ఈ జాబితాను ప్రకటిస్తుంది.గత కొన్నేళ్లుగా ఈ జాబితాలో ఇద్దరు టాప్ 2లో ఉంటున్నారు. ఇక టాప్ 10లో ఉత్తర భారతీయుల ఆధిపత్యం కొనసాగుతోంది. ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ వంటి ఉత్తరాది పారిశ్రామిక ప్రముఖులు అగ్రస్థానాల్లో ఉన్నారు. ఇంధన, ఇన్ఫ్రాస్ట్రక్చర్, స్టీల్, టెలికామ్ వంటి రంగాల్లో ఈ వ్యాపారులు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర వహిస్తున్నారు. ఈ ముగ్గురు వ్యాపారులు కలిపి లక్షల కోట్లు విలువ చేసే సంపదను నిర్వహిస్తున్నారు. బిలియనీర్ జాబితాలో మూడో స్థానంలో సావిత్రి జిందాల్, నాలుగో స్థానంలో సునీల్ మిట్టల్, ఐదో స్థానంలో శివ్ నాదార్ వంటి ప్రముఖులు ఉన్నారు.సంపన్నుల జాబితాలో దక్షిణ భారత వ్యాపారులు ఒకరిద్దరే ఉంటున్నారు. టాప్ 20 స్థానాల్లో ఒక్క దక్షిణ భారతీయుడు కూడా లేడు. దీనికి కారణాలు పరిశ్రమలు పరిమితి, పెట్టుబడి వాతావరణం, వ్యవహార సరళి భిన్నత్వం. ముఖ్యంగా పెద్ద పారిశ్రామిక, ఇంధన రంగాలు ఉత్తరాది ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నాయి. దక్షిణాది బ్రాండ్‌లు ఐటీ, మెడికల్, వినోద రంగాల్లో విజయవంతమవుతున్నప్పటికీ, విస్తృత ఆర్థిక శక్తి నిలిచేందుకు పెద్ద పారిశ్రామిక పెట్టుబడులు తక్కువగా ఉండటం వలన ఈ పరిస్థితి నెలకొంది.అయితే ఐటీ హుబ్స్, స్టార్టప్‌లు, హెల్త్‌కేర్ వంటి రంగాల్లో దక్షిణాది వ్యాపారులు పెద్ద పురోభాగాన్ని తీసుకున్నారు. కొత్త ఆవిష్కరణలు, డిజిటల్ సేవలు, సాంకేతిక రంగాల్లో వేగంగా ప్రగతిని సాధిస్తున్నారు. ఈ రంగాల్లో పెరుగుదలతో సమీప భవిష్యత్తులో వారి ప్రాధాన్యత మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.ఉత్తర భారత దేశం ఒక వైపు అగ్రి%-%ఇండస్ట్రీ, ఎనర్జీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో గొప్ప నిపుణత కలిగి ఉంది. కొన్ని రాష్ట్రాలు (ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, హిమాచల్) భారీ పారిశ్రామిక కేంద్రాలు. రిలయన్స్, అద్దానీ గ్రూప్ వంటి దిగ్గజ సంస్థల కేంద్రాలు ఈ ప్రాంతంలో ఉండటం ఈ ప్రాంత ఆర్థిక శక్తిని ప్రతిబింబిస్తుంది. టెలికామ్యునికేషన్, బటాయిల్, స్టీల్, మైనింగ్ రంగాలు ఉత్తరాదిలో బలంగా ఉన్నాయి.పశ్చిమ భారత ప్రాంతాలు (గుజరాత్, మహారాష్ట్ర) వినియోగ వస్త్రాలు, రసాయనాలు, ఆటోమోటివ్, పవర్ ఉత్పత్తి రంగాల్లో ఆశ్చర్యకరమైన అభివద్ధి సాధించాయి. గుజరాత్ వాణిజ్య కేంద్రం, మహారాష్ట్ర ముంబై ఫైనాన్షియల్ హబ్‌గా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ స్థానం దక్కించుకున్నాయి.ఇస్టర్డ్ ప్రాంతం (పశ్చిమ బెంగాల్, ఒడిశా, భువనేశ్వర్) ఇంధన, సహజ వనరుల సేకరణ, తైవతి ప్రాసెసింగ్ రంగాల్లో విశేష ప్రగతి సాధించి, భారతదేశ ఆర్థిక విస్తృతిని విస్తరించడంలో సహకరిస్తుంది. ఇక్కడ పారిశ్రామిక సంస్థల పునఃసంస్కరణలు, ఆధునిక దిగుమతులు ప్రాప్తి చెందుతున్నాయి.భారత ఆర్థిక రంగం వివిధ రాష్ట్రాల్లో విభిన్న రంగాలు అధిపతులుగా నిలుస్తూ, దేశ అభివృద్ధికి దోహదపడుతోంది. ఉత్తరాది పరిశ్రమలు, పశ్చిమాది వాణిజ్యం, దక్షిణాది సాంకేతికత, ఇటీవలి స్టార్టప్ సంస్కృతులు భారత ఆర్థిక వృద్ధికి భాగస్వామ్యమవుతున్నాయి. 2025లో భారతదేశపు ధనవంతుల సంపద మొత్తం 1 ట్రిలియన్ డాలర్ల చుట్టూ ఉండగా, గత సంవత్సరం తో పోలిస్తే 9% తక్కువగా నమోదైంది. ఈ తగ్గుదల స్టాక్ మార్కెట్ చిరకాల ఒత్తిళ్లు కారణంగా కలిగింది. ఐటీ, ఇంధన, వాణిజ్య రంగాల్లో రూపాయిలో మిశ్రమ ప్రభావాలు కనిపిస్తున్నాయి.

# తేజస్వి యాదవ్ కు కష్టకాలమేనా

**పాట్నా, అక్టోబరు 15, పెన్ పవర్:**
త్వరలోనే బీహార్ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆర్జెడి కలిసి పోటీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడి అధికార పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయి. అధికార పార్టీ తప్పులను ఎక్కడికక్కడ ఎండగడుతున్నాయి. ఎన్నికల్లో గెలిస్తే తాను ముఖ్యమంత్రి అవుతానని తేజస్వి ప్రచారం చేసుకుంటున్నారు. గతంలో ఆయన ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. పైగా తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్, తల్లి రబ్రిదేవి ముఖ్యమంత్రులుగా పనిచేసిన అనుభవం ఉండడం తేజస్వి యాదవ్ కు కలిసి వస్తుందని అక్కడ మీడియా ప్రచారం చేస్తోంది.ఇన్ని సానుకూల అంశాలు ఉన్న నేపథ్యంలో తేజస్వి యాదవ్ కు ఒక్కసారిగా షాక్ తగిలింది. అతడి తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్ ఏకంగా కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. ఎందుకంటే లాలూ ప్రసాద్ యాదవ్ మంత్రిగా ఉన్నప్పుడు ఐ ఆర్ సి టి సి స్కాం జరిగింది. ఆ స్కాంలో లాలు కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని దర్యాప్తు సంస్థ అభియోగాలు మోపింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు జారీ చేసింది. అదే కాదు విచారణకు ఖచ్చితంగా హాజరు కావాల్సిందేనని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే స్పష్టం చేశారు. దీంతో లాలూ ప్రసాద్ యాదవ్ వీల్ చైర్ లోనే విచారణకు హాజరయ్యారు.ఎన్నికల ముందు ఇలా జరగడంతో ఆర్జేడిలో ఒక్కసారిగా కుదుపు మొదలైంది. ప్రచారంలో దూసుకుపోతున్న ఆ పార్టీకి ఈ వ్యవహారం ఇబ్బందికరంగా మారింది. వాస్తవానికి అధికారంలోకి



వచ్చి.. ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాలని తేజస్వి యాదవ్ భావిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే ప్రచారం చేసుకుంటున్నారు. కానీ ఆయన ఒకటి అనుకుంటే.. ఢిల్లీ కోర్టు మరొకటి చేసింది. దీంతో ఆ పార్టీ శ్రేణులు ఒకసారిగా నిర్వేదంలో పడిపోయారు..ఆర్జెడి నాయకులు ఐఆర్సిటిసి స్కాం విషయంలో మాట్లాడేందుకు ఇష్టపడడం లేదు. రాజకీయంగా తమను దెబ్బ కొట్టడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందని.. దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నదని ఆర్జెడి నేతలు ఆరోపిస్తున్నారు. తేజస్వి యాదవ్ కు వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు.. మరోవైపు బిజెపి నేతలు ఈ వ్యవహారంపై స్పందించారు. చట్టం తన పని తాను చేసుకుపోతోందని.. ఇందులో రాజకీయ కుట్రలకు ఎటువంటి అవకాశం లేదని చెబుతున్నారు. విచారణలో అన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్పష్టం చేస్తున్నారు. కుంభకోణాలకు పాల్పడిన పార్టీకి ఎన్నికల్లో పోటీ చేసే అర్హత లేదని వారు అంటున్నారు. మరోవైపు ఐఆర్సిటిసి స్కాం విషయంలో ఏవైనా సంచలన నిజాలు కనుక బయటికి వస్తే ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఆర్ జె డి కి ఉండదని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

## ఏపీకి గేమ్ ఛేంజర్....ఏఐ హబ్




**విశాఖపట్టణం, అక్టోబరు 15, పెన్ పవర్:** రా చంద్రబాబు నాయుడు నాయకత్వం మరోసారి జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. ఢిల్లీలో జరిగిన "భారత్ %ూ×% శక్తి" కార్యక్రమంలో ఆయనకు లభించిన గౌరవం, ప్రశంసలు.. గూగుల్-రైడెన్ ఒప్పందం ద్వారా విశాఖపట్నంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ స్థాపన..ఇవన్నీ కలిపి ఆంధ్రప్రదేశ్‌కు చారిత్రాత్మక మలుపును సూచిస్తున్నాయి.ఐటీ రంగంలో చంద్రబాబు నాయుడుకున్న దూరదృష్టి మరోసారి నిరూపితమైంది. గతంలో హైదరాబాద్‌ను ఐటీ రాజధానిగా తీర్చిదిద్దిన ఆయన, ఇప్పుడు విశాఖపట్నాన్ని %ూ×% రాజధానిగా మలచే దిశగా బలమైన అడుగులు వేశారు.మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడంలో చూపిన అసాధారణమైన దార్శనికత, ఇప్పుడు గూగుల్ %ూ×% డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో స్పష్టంగా ప్రతిఫలించింది.%ూ×% హబ్: ఈ ఒప్పందం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో %ూ×% , డేటా సెంటర్ల అభివృద్ధికి బలమైన పునాది పడుతోంది."భారత్ %ూ×% శక్తి" కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్ , అశ్విని వైష్ణవ్ లు చంద్రబాబు నాయకత్వాన్ని ప్రశంసించడం, ఆయనకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును ఇచ్చింది. ఢిల్లీ వేదిక చంద్రబాబుకు ఒక కీర్తి పీఠంగా మారింది. తెలుగు నేతకు జాతీయ స్థాయిలో లభించిన ఈ అరుదైన గౌరవం, ఆయన అనుభవానికి, విజన్‌కు నిదర్శనం. దేశ భవిష్యత్తు కోసం సాంకేతిక రంగంలో ఆయనకున్న విజన్ మరియు నిబద్ధతను కేంద్ర మంత్రులు కొనియాడారు.నారా లోకేష్ వ్యాఖ్యల ప్రకారం, విశాఖలో స్థాపించబోయే ఈ %ూ×% హబ్ ద్వారా రాష్ట్రానికి బృహత్తర ప్రయోజనాలు చేకూరనున్నాయి. వేల సంఖ్యలో కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయి, ముఖ్యంగా యువతకు. ప్రపంచ స్థాయి ఆవిష్కరణలకు.. సాంకేతిక అభివృద్ధికి రాష్ట్రం కేంద్రంగా మారుతుంది. రాష్ట్రంలోని యువతకు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన అవకాశాలు లభించనున్నాయి. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన బాట.ఈ ఒప్పందం చంద్రబాబు నాయకత్వాన్ని తిరిగి జాతీయ చర్చకు తీసుకురావడమే కాకుండా, రాష్ట్రానికి పెట్టుబడులు.. అభివృద్ధిని ఆకర్షించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. రాజకీయంగా ఆయనకు మళ్లీ జాతీయ స్థాయిలో ప్రాధాన్యతను కలిగించే ఘట్టంగా ఇది నిలుస్తోంది.చంద్రబాబు నాయుడు భవిష్యత్తును ఆలోచించే నేతగా మరోసారి నిరూపించుకున్నారు. విశాఖలో %ూ×% హబ్ స్థాపన మరియు ఢిల్లీ వేదికపై ఆయనకు లభించిన 'కింగ్ సైజ్' ఎలివేషన్ %-% ఇవన్నీ కలిపి ఆంధ్రప్రదేశ్‌ను దేశ సాంకేతిక పటంలో గేమ్ చేంజర్‌గా మార్చే దిశగా సాగుతున్నాయి. ఇది తెలుగు ప్రజలకు మరియు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు గర్వించదగిన ఘట్టం.

## తిరుమల పరకామణి కేసు..
## విచారణ ఎందుకు ఆగినట్టు!?




**తిరుమల, అక్టోబరు 15, పెన్ పవర్:** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరికామణి విభాగంలో 2023లో జరిగిన దొంగతనంపై కేసు మళ్లీ దృష్టిలోకి వచ్చింది. అప్పటి ఉద్యోగి రవికుమార్ పాల్గొన్నారని అనుమానంతో టీటీడీ విజిలెన్స్ అధికారులు ఏప్రిల్ 2023లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే అదే ఏడాది సెప్టెంబర్‌లో లోక్ అదాలత్ ముందు రవికుమార్‌తో రాజీ కుదిరింది. ఈ రాజీ నిర్ణయం చట్టపరంగా ఎంతవరకు సబబు అన్న ప్రశ్నలు మొదలయ్యాయి.స్థానిక జర్నలిస్టు శ్రీనివాసులు హైకోర్టులో పిటిషన్ వేసి, ఈ చోరీపై సీఐడీ దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. ఆయన వాదన ప్రకారం, పరకామణిలో ఆర్థిక లావాదేవీలు చాలా పెద్దవి కాబట్టి దొంగతనం కేవలం సాధారణ సంఘటన కాదని పేర్కొన్నారు. పిటిషన్ విచారణ తరువాత హైకోర్టు జస్టిస్ రామకృష్ణ, లోక్ అదాలత్ ఇచ్చిన రాజీ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసి, సీఐడీదే పూర్తిస్థాయి దర్యాప్తు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఖజానా రికార్డులు, రాజీ ఒప్పంద పత్రాలు సీజ్ చేయాలని సూచించారు. కానీ ఈ కీలక ఆదేశాలు ఇప్పటివరకు అమలుకాకపోవడంతో సీఐడీ పాత్రపై అనుమానాలు పెరిగాయి.పరకామణి లావాదేవీలు ప్రజల విరాళాలతో నడుస్తున్నందున, ఆ నిధుల భద్రతపై ఉన్నతస్థాయి పర్యవేక్షణ ఉండాల్సిందే. కానీ ఈ ఘటన తరువాత టీటీడీ అంతర్గత వ్యవస్థలో పారదర్శకత ఎంతవరకు ఉందనే ప్రశ్న తలెత్తింది. హైకోర్టు ఆదేశాల అమలులో జాప్యం కొనసాగితే, స్వతంత్ర ఆడిట్ లేదా కోట్రోల్ అధికారి విచారణ అవసరమవుతుందని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు. ఇక సీఐడీ తక్షణ చర్యలు చేపడితేనే, దొంగతనం నిజానిజాలు బయటపడే అవకాశముంది.లోక్ అదాలత్ ముందుకు వచ్చిన రాజీ అనేది సాధారణంగా పౌర వివాదాలు లేదా చిన్నారుల హక్కులు లాంటి దావాలలో మాత్రమే అమల్లోకి వస్తుంది. కాని ఇక్కడి విషయం దొంగతనం, పబ్లిక్ ట్రస్ట్ నిధుల దుర్వినియోగం నేపథ్యంలో ఉంది. ఇది క్రిమినల్ నేచర్ కేసు, అంటే రాజీ ద్వారా పూర్తిగా ముగించడం చట్టపరంగా సాధ్యం కాదని న్యాయవేత్తలు స్పష్టం చేస్తున్నారు. హైకోర్టు పరిధిలోకి వచ్చే ఇటువంటి కేసుల్లో, రాజీకి మేజిస్ట్రేట్ ఆమోదం లేదా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సూచన తప్పనిసరి. ఈ రెండు శరతులు తీరకపోతే, రాజీ చెల్లుబాటు కాదు.జస్టిస్ రామకృష్ణ తీసుకున్న తాత్కాలిక నిర్ణయం లోక్ అదాలత్ ఉత్తర్వులను నిలిపివేసి, సీఐడీ విచారణను ఆదేశించడం న్యాయపరంగా ప్రజా ప్రయోజన రక్షణ చర్యగా గుర్తించబడింది. ఎందుకంటే ఈ వ్యవహారం ప్రజల విరాళాలకు సంబంధించినది. ఇందులో రాజీ ద్వారా నిందితుడిపై చర్య నిలిపివేయడం పబ్లిక్ ఫండ్ మిస్యూస్‌ను క్షమించడమే అవుతుంది, ఇది చట్టపరంగా అనుచితం.సీఐడీకి కోర్టు స్పష్టంగా ఖజానా లావాదేవీల రికార్డులు, రాజీ ఆధార పత్రాలు సీజ్ చేయమని ఆదేశించింది. కానీ సీడీ ఆదేశం అమలు చేయకపోవడం న్యాయపరంగా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. ఇలాంటి పరిస్థితిలో హైకోర్టు సీఐడీ అధికారులపై కాంటెంప్ట్ ఆఫ్ కోర్టు చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## ఎమ్మెల్సీలు సేఫ్...

**విశాఖపట్టణం, అక్టోబరు 15 పెన్ పవర్:** వైసీపీ అధికారంలో ఉండగా ఎమ్మెల్సీగా ఎన్నికయిన వారు ఇద్దరు పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. అయితే వీరిద్దరూ ఏ పార్టీ వైపు ఉన్నారంటే వైసీపీకి మద్దతుదారులుగానే ఉన్నారు. పార్టీ నుంచి సస్పెండ్ అయినప్పటికీ వీరిపై అనర్హత వేటు పడలేదు. దీంతో వీరు సస్పెండ్ అయినా వైసీపీ నేతలుగానే శాసనమండలిలో కొనసాగుతుండటం చర్చనీయాంశమైంది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన దువ్వాడ శ్రీనివాస్, తూర్పు గోదావరి జిల్లా అనంతబాబులను గత వైసీపీ హయాంలో ఎమ్మెల్సీ పదవి వరించింది. వారు పార్టీ కోసం చేసిన పనితీరును గమనించి నాడు జగన్ వీరిద్దరికీ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. దువ్వాడ శ్రీనివాస్ అయితే టెక్కలి సీటు కూడా కేటాయించారు.. రంపచోడవరంలో పట్టున్న నాయకుడిగా పేరున్న అనంతబాబు డ్రైవర్ హత్య కేసులో నిందితుడిగా మారి కొన్నాళ్ల పాటు జైలులో ఉండి బెయిల్ పై బయటకు వచ్చారు. అయితే డ్రైవర్ ను హత్య చేసి ఇంటికి పార్సిల్ చేశారన్న ఆరోపణలను గతంలో టీడీపీ చేసిన విమర్శలు జనంలోకి వెళ్లాయి. ఈ ఘటన కూడా గత ఎన్నికల్లో వైసీపీ ఓటమికి కారణమయిందని చెప్పాలి. అందుకే వెంటనే వైసీపీ నష్టనివారణ చర్యల్లో భాగంగా అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే సస్పెండ్ చేసి ఇన్నేళ్లవుతున్నా పదవి మాత్రం పదిలంగానే ఉంది. దీంతో ఆయన అనధికారికంగా వైసీపీ నేతగానే చలామణి అవుతున్నారు. . ఫ్యాన్ పార్టీని షేక్ చేస్తున్నాయా? టెక్కలి నుంచి పోటీ చేసి... ఇక మరొకనేత దువ్వాడ శ్రీనివాస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ నేత, ప్రస్తుత మంత్రి అచ్చెన్నాయుడు చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత దువ్వాడ శ్రీనివాస్ కుటుంబంలో విభేదాలు తలెత్తాయి. దువ్వాడ జీవితంలోకి దివ్వెల మాధురి ఎంట్రీతో ఆయన ఫ్యామిలీ ట్రబుల్స్ లో ఇరుక్కున్నారు. ఈ విషయం మీడియాలో హైలెట్ కావడంతో వెంటనే దువ్వాడ శ్రీనివాస్ ను కూడా వైసీపీ సస్పెండ్ చేసింది. అయితే ఆయన కొన్నాళ్ల నుంచి రాజకీయాలకు దూరంగానే ఉంటున్నారు. వ్యాపారాలకు పరిమితమయ్యారు. హైదరాబాద్ లోనే ఎక్కువ సమయం ఉంటున్నారు. ఎమ్మెల్సీ పదవికి మాత్రం రాజీనామా చేయలేదు. అయితే బహిరంగంగా ఇద్దరూ వైసీపీకి మద్దతు పలకపోతున్నప్పటికీ ఇద్దరు ఎమ్మెల్సీలు పరోక్షంగా వైసీపీకి అండగా నిలుస్తుండటం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ఆల్ ఈజ్ వెల్ కాదే...

**విజయవాడ, అక్టోబరు 15, పెన్ పవర్:)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదే పదే తాను 1995 ముఖ్యమంత్రిని అని ప్రకటించుకుంటున్నారు. అయితే టీడీపీ కార్యకర్తలు మాత్రం మళ్లీ తమ కథ మొదటికే వచ్చిందని సోషల్ మీడియాలో బాధను వెళ్లగక్కుతున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కార్యకర్తలకు మాత్రం న్యాయం జరగడం లేదని వారు బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. తమకు పదవుల విషయంలోనూ, ఇతర పనుల అంశంలోనూ అన్యాయం జరుగుతుందని తెలుగు తమ్ముళ్లు ఆక్రోశిస్తున్నారు. ఎమ్మెల్యేలు తమకు లాభం వచ్చిన వారికే అన్ని రకాలుగా ప్రయోజనాలు అందిస్తున్నారని, గత ఐదేళ్లు జెండా పట్టుకుని వైసీపీ ప్రభుత్వంలో తెగించి పోరాటం చేసినా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పట్టించుకోవడం లేదంటున్నారు. . అనేక మంది తెలుగు తమ్ముళ్లు సోషల్ మీడియాలో ఇదే రకమైన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ లు జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు ఖచ్చితంగా అక్కడ నేతలు, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. కానీ తమ అభిప్రాయాలను చెప్పుకునేందుకు అవసరమై సమయాన్ని ఇవ్వకపోవడంతో తాము నిజాలు వెల్లడించలేకపోతున్నామని కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను ప్రాణంలా చూసుకుంటానని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పార్టీ నాయకత్వం మర్చిపోయిందని కొందరు తెలుగు తమ్ముళ్లు సూటిగా పార్టీ సోషల్ మీడియా వేదిక ద్వారానే ప్రశ్నిస్తున్నారు. . ఇటీవల కాలంలో ప్రభుత్వం అనేక అంశాల విషయంలో వివాదాలు ఎదుర్కొన్నప్పటికీ టీడీపీ సోషల్ మీడియా యాక్టివ్ గా లేకపోవడం అందుకు నిదర్శనమని చెబుతున్నారు. మెడికల్ కళాశాలలను పీపీపీ పద్ధతిలో చేసిన ప్రకటన విషయంలో గాని, ములకలచెరువు కల్తీ మద్యం కేసులో టీడీపీ కార్యకర్తల నుంచి పార్టీకి అండగా స్పందన లేకపోవడాన్ని గుర్తించాలంటున్నారు. ఇప్పటికీ చంద్రబాబు నాయుడు గతంలో మాదిరిగా అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని ఆల్ ఈజ్ వెల్ అనుకుంటే వచ్చే ఎన్నికల్లో ఇబ్బందులు పడతామని, గ్రౌండ్ లెవెల్ రియాలిటీని తెలుసుకోవాలనుకుంటే కార్యకర్తల మనోభిప్రాయాన్ని తెలుసుకోవాలని వారు సూచిస్తున్నారు. మరి పార్టీ నాయకత్వం క్యాడర్ గోడు పట్టించుకుంటుందా? లేదా? అన్నది చూడాలి.

## కూటమి మధ్య ఫిలిం కార్పొరేషన్ రచ్చ

**అనంతపురం, అక్టోబరు 15, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణల మధ్య మరో వివాదం తలెత్తినట్లు కనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి విషయంలో మళ్లీ మెలిక పడినట్లే కనిపిస్తుంది. టూరిజం, సినిమాటోగ్రఫీ మంత్రిగా జనసేన నేత కందుల దుర్గేష్ ఉన్నారు. అందులోనూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ సినిమా రంగానికి చెందిన వారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేడు నెలలవుతున్నప్పటికీ ఇప్పటి వరకూ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఎవరినీ నియమించకపోవం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఇది ఇద్దరి మధ్య నెలకొన్న వివాదమే కారణమని తెలుస్తోంది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నామినేటెడ్ పదవిని హోల్డ్ లో పెట్టినట్లు పార్టీ వర్గాలే గుసగుసలాడుకుంటున్నాయి. అనుకుంటున్నట్లు మరోసారి ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి విషయంలో పవన్ కల్యాణ్, నందమూరి బాలకృష్ణల మధ్య విభేదాలు తల్తెయని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవికి పవన్ కల్యాణ్ పేరును ఎప్పుడో ఖరారు చేశారు. బహిరంగంగా కూడా చెప్పారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా అవుతారని ఆయన బహిరంగంగానే వెల్లడించారు. పవన్ కల్యాణ్ ప్రకటన తర్వాత అది కార్యరూపం దాల్చకపోవడానికి నందమూరి బాలకృష్ణ మెలిక పెట్టడమే కారణమన్న వార్తలు పార్టీ వర్గాల్లో హల్ చల్ చేస్తున్నాయి. దీంతో చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నియామకంలో ఆచితూచి వ్యవహారించాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. బాలకృష్ణ వ్యతిరేకించడంతో... నిర్మాత ఎ.ఎం రత్నం పేరును నందమూరి బాలకృష్ణ వ్యతిరేకించినట్లు తెలిసింది. అదే సమయంలో తాను ఒక పేరును అధినాయకత్వం ముందుంచినట్లు సమాచారం. అయితే పవన్ కల్యాణ్ కు చెందిన జనసేన పార్టీ నేత సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకూ ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నియామకం జరగకపోవడం ఈ ఊహాగానాలను బలపరుస్తున్నాయి. అదే సమయంలో నందమూరి బాలకృష్ణ కూడా ఇటీవల అసెంబ్లీలో ఫ్రస్టేషన్ కు లోనయింది అందుకేనంటున్నారు. అదే సమయంలో ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో లూలూ గ్రూపు విషయంలో తన అభ్యంతరాలను పవన్ కల్యాణ్ కుండ బద్దలు కొట్టినట్లు తెలిసింది. దీంతో ఇటు పవన్ కల్యాణ్, అటు నందమూరి బాలకృష్ణ ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నియామకం విషయంలో పట్టుబట్టడం వల్లనే నియామకం ఇప్పటి వరకూ జరగలేదంటున్నారు. విజయవాడ దుర్గ గుడి దేవస్థానం కమిటీ ఛైర్మన్ పదవిని తన మనిషికే ఇప్పించుకోవడంలో నందమూరి బాలకృష్ణ సక్సెస్ అయ్యార. మరి ఈ విషయంలో ఏం జరుగుతుందో చూడాలి.

# దిశా, దశ మార్చే నవంబర్ నెల

**విశాఖపట్టణం, అక్టోబరు 15, పెన్ పవర్:**
నవంబర్ నెల.. ఏపీకి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారింది. ఆంధ్రప్రదేశ్ దశ, దిశ మార్చేలా నవంబర్ నెలలో అడుగులు పడనున్నాయి. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్న సంగతి తెలిసిందే. అయితే అన్నింటికంటే ముందుగా టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు కోసం ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. విశాఖలో టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. నవంబర్ నెలలో విశాఖ వేదికగా టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. అలాగే కాగ్నిజెంట్ కూడా క్యాంపస్ ఏర్పాటు చేస్తోంది.
ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగ అభివృద్ధిలో నవంబర్ నెల కీలకంగా మారనుంది. నవ్యాంధ్రకు పెట్టుబడులను ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. దీంతో దిగ్గజ సంస్థల చూపు ఏపీ వైపు మళ్లుతోంది. ఈ క్రమంలోనే ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థలు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. అందులో కొన్ని ప్రాజెక్టులు వేగంగా అడుగులు పడుతున్నాయి కూడా. అయితే నవంబర్ నెల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దశ, దిశను మార్చేలా కనిపిస్తోంది. రెండు కీలక ప్రాజెక్టులకు నవంబర్ నెలలో శ్రీకారం చుట్టనున్నారు. విశాఖపట్నంలో క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు అన్నింటికంటే మ్నుందుగా ఆసక్తి చూపించింది టీసీఎస్.. ఆ తర్వాతనే ఒక్కొక్క కంపెనీ ఏపీవైపు, అందులోనూ విశాఖవైపు దృష్టి సారిస్తూ వచ్చాయి. ఈ క్రమంలోనే నవంబర్ నెలలో టీసీఎస్ తన కార్యకలాపాలు ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. విశాఖపట్నంలో టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతో తొలుత ఒప్పందం చేసుకున్నది కూడా టీసీఎస్ కావటం విశేషం. ఇక టీసీఎస్ కోసం రుషికొండ సమీపంలోని ఐటీహిల్స్‌పై భవనాన్ని కూడా ఏపీ ప్రభుత్వం కేటాయించింది. హిల్-3లోని మిలీనియం టవర్స్ లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఈ భవనంలో ఉద్యోగులు పనిచేసేలా ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ ఏర్పాట్లు కూడా తుది దశకు చేరుకున్నాయి. నవంబర్ నెలలో విశాఖ వేదికగా టీసీఎస్ కార్యకలాపాలు మొదలుపెట్టనుంది. ఈ విషయాన్ని ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా తెలిపారు. టీసీఎస్ క్యాంపస్‌లో తొలిదశలో 2 షిఫ్టులలో 2000 మంది ఉద్యోగులు పనిచేస్తారు. ఆ తర్వాత ఉద్యోగుల సంఖ్యను క్రమంగా ఆరు వేలకు పెంచాలనే ఆలోచనలో ఉన్నారు. అందుకు తగ్గట్లుగా మిలీనయం టవర్స్‌లో ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ఈ భవనం నుంచి తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తూనే.. టీసీఎస్ శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. రూ.1,370 కోట్లతో 12000 మందికి ఉపాధి కల్పించనుంది. టీసీఎస్ క్యాంపస్ కోసం ఏపీ ప్రభుత్వం ఐటీహిల్-3పై 22 ఎకరాలను కేటాయించింది. ఎకరా 99 పైసలకు చొప్పున కేటాయింపులు చేశారు. మరోవైపు టీసీఎస్ బాటలోనే మరో ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ కూడా విశాఖలో పెట్టుబడులు పెట్టనుంది. రూ.1,582 కోట్లతో విశాఖలో కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతోంది. కాగ్నిజెంట్ క్యాంపస్ ద్వారా సుమారుగా 8000 మందికి ఉద్యోగాలు రానున్నాయి.. ఈ నేపథ్యంలో కాగ్నిజెంట్ సంస్థకు కూడా ఎకరా భూమి 99 పైసలకు కేటాయించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాపులుప్పాడ వద్ద 21.31 ఎకరాల భూమి కేటాయించింది. మరోవైపు కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈవో రవి కుమార్ వచ్చే నవంబర్‌లోనే విశాఖపట్నం పర్యటించనున్నారు. ఈ పర్యటనలోనే ఆయన విశాఖ కాగ్నిజెంట్ క్యాంపస్ ప్రారంభంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇవి కాకుండా గూగుల్ డేటా సెంటర్.. రూ.లక్ష కోట్లతో టీసీఎస్ డేటా సెంటర్ ఏర్పాటు కానున్నాయి.

# లిక్కర్ స్కామ్ వైసీపీ వైపు టర్న్ అవుతుందా?

**విజయవాడ, అక్టోబరు 15, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ లో కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు కనిపిస్తుంది. జోగి రమేష్ ఈ కేసులో ప్రధాన కారకుడుగా ఏ1 నిందితుడు జనార్ధన్ రావు చేసిన ఆరోపణలు ఇప్పుడు ఫ్యాన్ పార్టీని షేక్ చేస్తున్నాయి. తాను వైసీపీ హయాంలోనే నకిలీ మద్యాన్ని తయారు చేశానని జనార్ధన్ రావు ఎక్సైజ్ విచారణలో తెలిపారు. అలాగే టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాను ఆ కార్యక్రమాన్ని మానేశానని చెప్పుకొచ్చారు. అయితే జోగి రమేష్ ఫోన్ చేసి టీడీపీ ప్రభుత్వాన్ని రాజకీయంగా ఇరకాటంలో పెట్టేందుకు తిరిగి నకిలీ మద్యం తయారు చేయాలని చెప్పడంతోనే తాను తిరిగి ఈ పనికి పూనుకున్నానని నిందితుడు జనార్ధన్ రావు చెప్పడం వైసీపీని ఇబ్బందుల్లోకి నెట్టేలా కనిపిస్తుంది. ములకలచెరువు మద్యం కల్తీ మద్యం కేసులో జనార్ధన్ రావు సంచలన విషయాలు వెల్లడించారు. జనార్ధన్ రావు వీడియో ఒకటి బయటకు రావడంతో సంచలనంగా మారింది. మాజీ మంత్రి జోగి రమేష్ ప్రోద్బలంతోనే తాను నకిలీ మద్యం తయారు చేశానని, టీడీపీ అధికారంలోకి రాగానే ఆపానని జనార్ధన్ రావు విచారణలో వెల్లడించినట్లు తెలిసింది. తనకు ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జోగి రమేష్ ఫోన్ చేసి నకిలీ మద్యాన్ని తయారు చేయాలని కోరినట్లు జనార్ధన్ ఎక్సైజ్ అధికారుల విచారణలో తెలిపినట్లు ఆ వీడియోలో జనార్ధన్ రావు చెప్పడాన్ని బట్టి చూస్తే జోగి రమేష్ చుట్టూ కల్తీ మద్యం ఉచ్చు ఆయన చుట్టూ బిగుసుకుంటుందని చెప్పొచ్చు. మరొకవైపు జనార్ధన్ రావు ఫోన్ పోయిందని చెప్పినా సిమ్ ను యాక్టివ్ చేసే పనిలో ఎక్సైజ్ అధికారులున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నకిలీ మద్యం కేసులో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మొన్ననే జోగి రమేష్ అన్నారు. కొందరిని ఇరికించే కుట్ర చేస్తున్నారని ఆయన అన్నారు. దానికి తగినట్లుగానే జనార్ధన్ రావు కూడా జోగి రమేష్ పేరు చెప్పడంతో ఆయనను విచారించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. జోగి రమేష్ ను ఎప్పుడైనా అదుపులోకి తీసుకోవచ్చన్న ప్రచారం జరుగుతుంది. 2021లోనే విజయవాడకు సమీపంలోని ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారు చేశానని జనార్ధన్ ఒప్పుకోవడం, జోగి రమేష్ ప్రమేయం ఉందని చెప్పడంతో నకిలీ మద్యం కేసు వైసీపీ వైపు టర్న్ అయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తుంది. వైసీపీ నేతలు మాత్రం జనార్ధన్ రావు వీడియో చూస్తుంటే కుర్చీలో కూర్చోబెట్టి కావాలని చెప్పించినట్లు కనపడుతుందని అంటున్నారు. తమపై బురదను కడుక్కోలేక వైసీపీపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.



**చాట్ లీక్... కలకలం**

ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం కేసు మరో సంచలన ఘట్టానికి చేరుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడు జనార్దన్ రావు , మాజీ మంత్రి జోగి రమేష్ మధ్య జరిగిన వాట్సాప్ చాట్ లీక్ అవ్వడంతో ఈ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ చాట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, రాజకీయ వర్గాల్లో పెను కలకలం సృష్టిస్తోంది.

**చాట్‌లో వెల్లడైన సంచలన విషయాలు**

వాట్సాప్ చాట్ ప్రకారం.. వైసీపీ పాలనలో జోగి రమేష్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీకి పాల్పడినట్లు నిందితుడు జనార్దన్ రావు అంగీకరించాడు. ఈ చాట్‌లో బయటపడిన కీలక అంశాలు ఇవీ.వ్యాపారం ఆపమని ఆదేశం: టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, జోగి రమేష్ ఆదేశాల మేరకే నకిలీ మద్యం వ్యాపారం ఆపేశామని జనార్దన్ రావు వెల్లడించారు. తిరిగి ప్రారంభించమని ఆదేశం: ఏప్రిల్ 2025లో జోగి రమేష్ ఫోన్ చేసి, “టిడిపి ప్రభుత్వంపై చెడ్డపేరు తెచ్చేలా మళ్లీ తయారీ మొదలు పెట్టు” అని చెప్పినట్లు చాట్‌లో స్పష్టంగా ఉంది. తంబళ్లపల్లి నియోజకవర్గంలో సూచన: అక్కడి నుంచి మొదలుపెడితే చంద్రబాబు ప్రభుత్వంపై బురద జల్లవచ్చు అని జోగి రమేష్ సూచించినట్టు వివరించారు. వేర్వేరు పేర్లతో గదులు అద్దెకు తీసుకుని, మద్యం తయారీకి యంత్రాలు ఏర్పాటు చేశారు. దీని తర్వాత సాక్షి మీడియా ముందు ఉంచి లీక్ ఇచ్చి రైడ్ చేయించడం, తద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్లాన్‌ను ఈ చాట్‌లో స్పష్టంగా వెల్లడించారు. జనార్దన్ రావు ఫిర్యాదు ప్రకారం, జోగి రమేష్ చిన్నప్పటి పరిచయాన్ని అడ్డుపెట్టుకుని నమ్మించి మోసం చేశాడని పేర్కొన్నాడు. అలాగే, ఈ వ్యవహారంలో జై చంద్రారెడ్డికి అసలు సంబంధం లేదని స్పష్టం చేశాడు.

**జోగి రమేష్ స్పందన..**

ఈ వ్యవహారంపై జోగి రమేష్ మొదట స్పందిస్తూ, జనార్దన్ రావు ఎవరో తనకు తెలియదని, తనపై కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఆ తర్వాత, పరిచయం ఉన్నప్పటికీ స్నేహితుడేమీ కాదని, జనార్దన్ తన ఇంటికి రాలేదని, సంబంధం లేని విషయాలను వెల్లడించాడని తెలిపారు. ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఏలూరు రేంజ్ ఐజీ నేతృత్వంలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయబడింది. సిట్ అధికారులు ఇప్పటికే సీసీ ఫుటేజీలను సేకరించినట్లు సమాచారం. జోగి రమేష్‌పై ఆరోపణలు, అసలు కుట్రదారులు ఎవరు అనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

**రాజకీయ పరిణామాలు, ప్రభుత్వం స్పందన**

మాజీ మంత్రి జోగి రమేష్ పేరు తెరపైకి రావడం, ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి కుట్ర జరిగిందన్న ఆరోపణలు రాజకీయ వర్గాల్లో పెద్ద సంచలనం సృష్టించాయి. ప్రభుత్వం ఈ వ్యవహారంపై కఠినంగా ఉండాలని, ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉన్నా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. నకిలీ మద్యం కేసు రాజకీయంగా పెను దుమారం రేపనుంది. జనార్దన్ రావు%-%జోగి రమేష్ చాట్ లీక్, ఇతర సాక్ష్యాలు సిట్ దర్యాప్తుకు మార్గం చూపుతున్నాయి. ఈ కేసులో వచ్చే రోజుల్లో రాజకీయ పరిణామాలు, అధికారుల చర్యలు రాష్ట్రంలో ప్రధాన అంశాలుగా మారనున్నాయి.

# నాగబాబు మౌనం దేనికి సంకేతం



**విజయవాడ, అక్టోబరు 15, పెన్ పవర్:** జనసేన ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటారు. అయితే గత కొద్ది రోజుల నుంచి ఆయన మౌనంగా ఉంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి పెద్దగా ప్రస్తావించడం లేదు. ఎక్స్ లోనూ పోస్టు కనిపించడం లేదు. దీనికి ప్రధాన కారణం తన అన్న చిరంజీవిపై అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలే కారణమని అంటున్నారు. సహజంగా నాగబాబు తన సోదరులు ఎవరిపైనా విమర్శలు వస్తే అసలు ఊరుకోరు. ఆయన వెంటనే కౌంటర్ ఇస్తారు. కానీ కూటమి ప్రభుత్వంలో ఉండటంతో పాటు తాను పార్టీ ఎమ్మెల్సీగా ఉండటంతో నాగబాబు కొంత తనను తాను సంబాళించుకుని సంయమనంతో వ్యవహరిస్తున్నారని అంటున్నారు. నిజానికి చిరంజీవి ఫ్యాన్స్ హైదరాబాద్ లో మీటింగ్ పెట్టినప్పుడు కూడా నాగబాబుకు తెలిసే జరిగిందంటారు. ఆయనను సంప్రదించిన తర్వాతనే చిరంజీవి బ్లడ్ బ్యాంకులో మీటింగ్ వారు పెట్టుకున్నారని, అయితే తాను మాత్రం పెదవి విప్పకుండా కొంత సంయమనం పాటించారని చెబుతున్నారు. అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ మాట్లాడిన దానికి మెగాస్టార్ చిరంజీవి ఒక ప్రకటన చేసి ఊరుకున్నారు. అయితే మెగా ఫ్యాన్స్ మాత్రం ఇప్పటికీ సోషల్ మీడియాలో నందమూరి బాల కృష్ణకు వ్యతిరేకంగా పోస్టులు పెడుతూనే ఉన్నారు. దీనిని కూడా నాగబాబు కానీ, పవన్ కల్యాణ్ కానీ ఎవరూ ఖండించలేదు. అసలు ఆ విషయాన్ని ఇద్దరూ ఇంతవరకూ ప్రస్తావించలేదు. గతంలో బాలకృష్ణ పై నాగబాబు చేసిన విమర్శలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ అంటే ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి మౌనంగా ఉన్నారని భావించినా నాగబాబు సైలెంట్ గా ఉండటానికి మాత్రం కారణం రాజకీయ కారణమేనని అంటున్నారు. అయితే మౌనంగా ఉన్నప్పటికీ తన కోపాన్ని సన్నిహితుల వద్ద నాగబాబు ప్రస్తావిస్తున్నట్లు సమాచారం. నాగబాబు విదేశాల నుంచి వచ్చిన చిరంజీవితో భేటీ అయిన సందర్భంలోనూ ఈ ప్రస్తావన రావడంతో చిరంజీవి కూడా ఆ విషయాన్ని వదిలేయాలని సూచించడంతో నాగబాబు మౌనంగా ఉన్నారని అంటున్నారు. అయితే తన అన్న చిరంజీవిపై చేసిన వ్యాఖ్యల నుంచి ఇంకా తేరుకోలేని నాగబాబు మాత్రం ప్రస్తుతం ఏపీ రాజకీయాల విషయంలో మాత్రం పెద్దగా స్పందించడం లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

# కుల్దీప్ ఏడు స్థానాలు ముందుకు.. అగ్ర స్థానంలోనే బుమ్రా.. టాప్-5లోకి జైశ్వాల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ బుధవారం (అక్టోబర్ 15) ప్రకటించిన లేటెస్ట్ టెస్ట్ ర్యాంకింగ్స్ లో టీమిండియా ప్లేయర్స్ మెరుగైన స్థానాల్లో నిలిచారు. ఇటీవలే వెస్టిండీస్ తో జరిగిన రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో అదరగొట్టిన టీమిండియా ప్లేయర్స్ ర్యాంకింగ్స్ లో మంచి ఫలితాలను రాబట్టారు. విండీస్ తో సిరీస్ కు ముందు ఏడో స్థానంలో ఉన్న జైశ్వాల్.. ఐదో ర్యాంక్ కు చేరుకున్నాడు. విండీస్ తో జరిగిన రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో 219 పరుగులు చేసి ఈ సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఢిల్లీ వేదికగా అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన రెండో టెస్టులో జైశ్వాల్ 175 పరుగులతో చెలరేగాడు.

ఇంగ్లాండ్ స్టార్ ఆటగాడు జో రూట్ అగ్ర స్థానంలోనే కొనసాగుతున్నాడు. బ్రూక్, విలియంసన్, స్మిత్ వరుసగా రెండు, మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. వెస్టిండీస్ సిరీస్ ఆడకపోయినా పంత్ 8 వ ర్యాంక్ లో కొనసాగుతున్నాడు. గిల్ 13 వ స్థానంలో ఉండగా.. రాహుల్ రెండు ర్యాంక్ లు మెరుగుపర్చుకొని 33 వ స్థానానికి చేరుకున్నాడు. బౌలింగ్ లో బుమ్రా టాప్ ర్యాంకు నిలబెట్టుకున్నాడు. బుమ్రా మినహాయిస్తే టీమిండియా బౌలర్లు ఎవరూ టాప్-10 లో స్థానం దక్కించుకోలేకపోయారు. విండీస్ తో జరిగిన సిరీస్ లో తన స్పిన్ మ్యాజిక్ తో రాణించిన కుల్దీప్ యాదవ్ ఏడు ర్యాంక్ లు ఎగబాకి 14 వ స్థానానికి చేరుకున్నాడు.

ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ 12 ర్యాంక్ లో ఉన్నాడు. రబడా, హెన్రీ, కమ్మిన్స్, హేజాల్ వుడ్ వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. జడేజా ఒక స్థానం దిగజారి 18 ర్యాంక్ తో సరిపెట్టుకున్నాడు. ఆల్ రౌండర్ విభాగానికి వస్తే జడేజా ఎవరికి అందనంత దూరంలో అగ్ర స్థానంలో ఉన్నాడు. మెహదీ హసన్ మిరాజ్, స్టోక్స్, ముల్డర్, కమ్మిన్స్ వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. టెస్ట్ టీం ర్యాంకింగ్స్ లో ఆస్ట్రేలియా టాప్ లో ఉంది. సౌతాఫ్రికా, ఇంగ్లాండ్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉంటే.. ఇండియా నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది.

# కమర్షియల్ కాంట్రాక్ట్ రిజెక్ట్ చేసిన కోహ్లీ.. RCB ని వీడుతున్నాడా.. లేక IPL కు గుడ్ బై చెబుతాడా..?




**హైదరాబాద్ పెన్ పవర్:** కింగ్ కోహ్లీ ఆర్సీబీ కమర్షియల్ కాంట్రాక్ట్ రిజెక్ట్ చేయడం తీవ్ర గందరగోళానికి దారి తీసింది. ఇప్పటికే టెస్టులు, టీ20 లకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ.. అటు వన్డే కెరీర్ అగమ్యగోచరంగా ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. వచ్చే వరల్డ్ కప్ ఆడతాడా లేదా బీసీసీఐ పక్కన పెడుతుందా అనే చర్చలు నడుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కోహ్లీ తన కాంట్రాక్ట్ రిజెక్ట్ చేయడం టాక్ ఆఫ్ ద క్రికెట్ వరల్డ్ గా మారింది.

ఐపీఎల్ హిస్టరీలో ఒకే ఫ్రాంచైజీకి ఆడుతున్న కొద్ది మంది ప్లేయర్లలో కోహ్లీ ఒకరు. మొదటి నుంచీ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) కి ఆడుతున్నాడు. నెక్ట్స్ ఐపీఎల్ కోసం ఆక్షన్ దగ్గరపడుతున్న టైమ్ లో కోహ్లీ నిర్ణయంపై ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఆర్సీబీని వీడుతున్నాడా.. అనే డౌట్స్ ఇప్పుడు సోషల్ మీడియలో చక్కర్లు కొడుతున్నాయి.

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ టాపిక్ పై మహమ్మద్ కైఫ్ క్లారిటీ ఇచ్చాడు. బెంగళూరు ఫ్రాంచైజీ కి ఆడటానికి కోహ్లీ కట్టుబడి ఉన్నాడని కైఫ్ తెలిపాడు. అదే విధంగా కొత్త కాంట్రాక్ట్ పై సంతకం చేయలేదని కూడా చెప్పాడు. కోహ్లీ ఫస్ట్ అండ్ లాస్ట్ మ్యాచ్ బెంగళూరుకే ఆడతానని ప్రామిస్ చేశాడు. అదే మాట మీద ఉంటాడు.. అని ఇన్ స్టాలో వీడియో పోస్ట్ చేశాడు కైఫ్.ఆర్సీబీ కాంట్రాక్ట్ కు సైన్ చేయకపోవడానికి కారణం చెప్పాడు కైఫ్. త్వరలో ఆర్సీబీ ఫ్రాంచైజ్ మారుతోందని.. కొత్త ఫ్రాంచైజ్ వచ్చిన తర్వాత .. అన్ని చర్చల తర్వాత కొత్త కాంట్రాక్ట్ ఉంటుందని తెలిపాడు. అందుకోసమే కోహ్లీ వెయిట్ చేస్తున్నట్లు కైఫ్ వివరణ ఇచ్చాడు.

# ఇది కదా రోకో బాండ్ అంటే: కోహ్లీని చూడగానే రోహిత్ ఎమోషనల్.. స్పెషల్ విష్ అదిరిపోయిందిగా!



**హైదరాబాద్ పెన్ పవర్:** అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో జరగబోయే వైట్ బాల్ సిరీస్ సవాలుకు టీమిండియా సిద్ధమవుతోంది. మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానున్న ఈ మెగా సిరీస్ కు భారత జట్టు బుధవారం (అక్టోబర్ 15) ఆస్ట్రేలియాకు బయలుదేరింది. బుధవారం (అక్టోబర్ 19) ఉదయం ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి టీమిండియా మొదటి బ్యాచ్ చేరుకుంది. భారత ఆటగాళ్లను చూసేందుకు ఫ్యాన్స్ ఎయిర్ పోర్ట్ దగ్గర గుంపులుగా వచ్చారు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ తో పాటు ఇతర కోచింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రం బయలుదేరనున్నారు.విమాశ్రమానికి చేరుకోవడానికి ముందు భారత ఆటగాళ్లు బస్సు ఎక్కుతున్న జట్టు వీడియోను బీసీసీఐ షేర్ చేసింది. ఈ వీడియోలో టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఎమోషనల్ అయినట్టు కనిపిస్తోంది. రోహిత్ కంటే ముందే కోహ్లీ బస్ లో కూర్చుకున్నాడు. బస్ ఎక్కే ముందు కోహ్లీని చూస్తూ రోహిత్ తన స్పెషల్ గా నమస్కారం చేశాడు. బస్ లోపలి వెళ్లిన తర్వాత హగ్ ఇచ్చాడు. అంతకముందు టీమిండియా నయా కెప్టెన్ శుభమాన్ గిల్ ను రోహిత్ హగ్ చేసుకున్నాడు. ఈ వీడియోలో రోహిత్ సహచర ప్లేయర్లతో కలిసిపోయిన విధానం ముచ్చటగొలిపే విధంగా అనిపిస్తుంది. సోషల్ మీడియాలో బీసీసీఐ షేర్ చేసిన ఈ వీడియో వైరల్ అవుతోంది. రెండు బ్యాచ్ లుగా టీమిండియా ఆసీస్ లో అడుగుపెట్టనుంది. ఇందులో భాగంగా మొదటి బ్యాచ్ ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంది.

టీమిండియా వెళ్లబోయే తొలి బ్యాచ్ లో విరాట్ కోహ్లీ ముందు వరుసలో కనిపించాడు. ఆ తర్వాత రోహిత్ శర్మ, నయా కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, హర్షిత్ రాణా, శ్రేయాస్ అయ్యర్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ ఉన్నారు. రెండు బ్యాచ్‌లలో ఆటగాళ్లను పంపాలని బీసీసీఐ నిర్ణయించింది. రెండో బ్యాచ్ ఈ రోజు సాయంత్రం లేదా రేపు ఉదయం బయలుదేరే అవకాశం ఉంది. కోహ్లీ, రోహిత్ శర్మ ఏడు నెలల తర్వాత గ్రౌండ్ లో కనిపించనుండడంతో ఈ సిరీస్ కు వీరిద్దరూ ప్రధాన ఆకర్షణగా మారనున్నారు.

**అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో సిరీస్:**

2020 తర్వాత ఇండియా తొలిసారి వైట్ బాల్ ఫార్మాట్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. అక్టోబర్ 19 నుంచి 25 వరకు వన్డే సిరీస్.. అక్టోబర్ 29 నుంచి నవంబర్ 8 వరకు టీ20 సిరీస్ జరుగుతుంది. అక్టోబర్ 19న పెర్త్ లో తొలి వన్డేతో టూర్ మొదలవుతుంది. అక్టోబర్ 23 న అడిలైడ్ లో రెండో వన్డే.. అక్టోబర్ 25 న సిడ్నీలో మూడో వన్డే జరుగుతుంది. ఆ తర్వాత టీ20 సిరీస్ జరుగుతుంది. అక్టోబర్ 29 న మనుకా ఓవల్ లో తొలి టీ20 ప్రారంభమవుతుంది. ఆ తర్వాత మెల్‌బోర్న్, హెూబర్ట్, గోల్డ్ కోస్ట్, బ్రిస్బేన్ లలో వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు టీ20 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది.

**ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కు భారత వన్డే జట్టు :**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్),
నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ , హర్షిత్ రాణా, మహమ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్, ప్రసిద్ కృష్ణ, ధృవ్ జురెల్, యశస్వి జైశ్వాల్

# అదిరిపోయే రేంజ్ లో రాజు గారి కంబ్యాక్





దిల్ రాజు. తెలుగు రాష్ట్రాల్లో ఈయన తెలియని వారు లేరు. డిస్ట్రిబ్యూటర్ గా కెరీర్ ను మొదలుపెట్టిన ఆయన తర్వాత నిర్మాతగా మారి, గత కొంతకాలంగా టాలీవుడ్ లోని అగ్ర నిర్మాతల్లో ఒకరిగా రాణిస్తున్నారు. దిల్ రాజు నుంచి సినిమా వస్తుందంటే ఆ సినిమా మ్యాగ్జిమమ్ హిట్ అనే పేరును సంపాదించుకున్నారు. ఆయన జడ్జిమెంట్‌కు అంత వాల్యూ ఉండేది.

**గత కొన్నాళ్లుగా పెద్దగా లక్ లేదు**

కానీ కొన్నాళ్లుగా దిల్ రాజు బ్యానర్ నుంచి వచ్చిన సినిమాలు అనుకున్న స్థాయి సక్సెస్ అందుకోవడం లేదు. రీసెంట్ టైమ్స్ లో సంక్రాంతికి వస్తున్నాం తప్పించి ఆయనకు, ఆయన బ్యానర్ కు సాలిడ్ హిట్ అనేది లేదు. ఆయనేం చేసినా పెద్దగా కలిసి రావడం లేదు. ఈ విషయాన్ని స్వయంగా దిల్ రాజు కూడా సభా ముఖంగా ఒప్పుకుంటున్నారు.

**ఓజి కొత్త ఎనర్జీని ఇచ్చింది**

అయితే రీసెంట్ గా పవన్ కళ్యాణ్ ఓజి సినిమాను డిస్ట్రిబ్యూట్ చేసి మళ్లీ మంచి సక్సెస్ ను అందుకున్న దిల్ రాజు, ఆ సినిమా తనకు కొత్త ఎనర్జీని ఇచ్చిందని కూడా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ ఎనర్జీతోనే దిల్ రాజు ఇప్పుడు వరుస సినిమాలను లైన్ లో పెడుతున్నట్టు తెలుస్తోంది. అయితే ఈసారి దిల్ రాజు లైన్ లో పెడుతుంది కేవలం తెలుగు ప్రాజెక్టులు మాత్రమే కాదు, వివిధ ఇండస్ట్రీల నుంచి స్టార్ హీరోలతో రాజు గారు సినిమాలు చేయబోతున్నారని తెలుస్తోంది.

**మరోసారి రిస్క్ చేస్తున్న దిల్ రాజు**

తెలుగులో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సినిమాలను తీయాలని ప్రయత్నిస్తున్న దిల్ రాజు, కోలీవుడ్ లో అజిత్ తో సినిమా తీయాలని చూస్తున్నారట. అవి మాత్రమే కాకుండా బాలీవుడ్ లో అక్షయ్ కుమార్ తో సంక్రాంతికి వస్తున్నాంను రీమేక్ చేయడంతో పాటూ, సల్మాన్ ఖాన్ తో ఓ సినిమాను ప్లాన్ చేస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. గతంలో జెర్సీ, హిట్ ది ఫస్ట్ కేస్ సినిమాలతో నిర్మాతగా బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి ఆ సినిమాలతో డిజప్పాయింట్ అయిన దిల్ రాజు, ఇప్పుడు మరోసారి బాలీవుడ్ వైపు కన్నేశారని, ఈసారి ఎలాగైనా అక్కడ సక్సెస్ అందుకోవాలని దిల్ రాజు చూస్తున్నట్టు తెలుస్తోంది. ఈసారైనా రాజు గారి రిస్క్ కు తగ్గ ఫలితం వస్తుందేమో చూడాలి.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com